## కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



నవ తెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పురపాలిక కేంద్రంలోని మున్సిపల్, మండల ప్రజా పరిషత్ కార్యాలయాల్లో సోమవారం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎంఎల్ సి ఫారూఖ్ హుస్సేన్ ఎమ్మెల్యే రఘునందన్ రావు, మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి,ఎంపీపీ కొత్త పుష్పలత, జెడ్పిటిసి కడతాల రవీందర్ రెడ్డిలతో కలిసి సోమవారం పంపిణీ చేశారు. దుబ్బాక మున్సిపల్, మండలానికి సంబంధించిన లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి,తహశీల్దార్ సలీం మియా, ఆర్ ఐ నరసింహారెడ్డి, కౌన్సిలర్లు, సర్పంచ్లు, ఎంపీటీసీలు పలువురు పాల్గొన్నారు.


1

# నవతెలంగాణ



మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

మంగళవారం 31 జనవరి 2023


## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



నవ తెలంగాణ-రాయపోల్

బాధిత కుటుంబానికి అండగా ఉండి తమ వంతు సహకారం అందిస్తామని బీజేపీ సీనియర్ నాయకులు మంతుర్ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. రాయపోల్ మండలం కొత్తపల్లి గ్రామంలో ఇటీవల నిరుపేద రైతు లాలు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విషయం తెలుసుకొని బీజేపీ సీనియర్ నాయకులు మంతుర్ ప్రభాకర్ రెడ్డి సోమవారం రైతు కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు నరేష్ గౌడ్, బీజేపీ మండల ఉపాధ్యక్షులు కృష్ణ, మండల సినియర్ నాయకులు హరికృష్ణ గౌడ్, బూత్ అధ్యక్షులు శేఖర్, సాయి గౌడ్, నాయకులు నాగరాజు, బాలరాజు, ప్రసాద్, నరసింగ్ రావు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు డయల్ యువర్ డీఎం

నవ తెలంగాణ - సిద్దిపేట

సిద్దిపేట, దుబ్బాక పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు బస్సు సౌకర్యాలపై, తమ సూచనలు, సలహాల కోసం మంగళవారం ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సిద్దిపేట బస్సు డిపో మేనేజర్ సుఖేందర్ రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ 9959226271 నెంబర్ కు ఫోన్ చేయాలని ప్రయాణికులకు, విద్యార్థులకు సూచించారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ విద్యుత్ డివిజన్ కార్యాలయంలో టీఆర్‌వీకేఎస్ క్యాలెండర్ను ఏడీఈ భాను ప్రకాష్ ఆవిష్కరించారు. సోమవారం టీఆర్‌వీకేఎస్ జిల్లా అధ్యక్షులు పరశురాం, కార్యదర్శి కనకయ్య, డివిజన్ అధ్యక్షులు ఖదీర్, నాయకులు శంకర్, మహేందర్, ఖలీల్, వెంకట్ రెడ్డి, ఇస్తారి, యాసీన్, శ్రీనివాస్, జాంగిర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్కెనపల్లి ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం



నవతెలంగాణ-నంగునూరు

2023-24 విద్యా సంవత్సరానికి నంగునూరు మండలం అక్కె నపల్లి ఆదర్శ మోడల్ స్కూల్‌లో 6వ తరగతిలో 100 సీట్లకు, 7 నుంచి పదో తరగతిలో ఖాళీ సీట్లలో ప్రవేశాల కోసం నోటిఫికేషన్ విడుదలైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సైదిరెడ్డి తెలిపారు. 6 నుండి 10వ తరగతి వరకు ప్రవేశానికి ఫిబ్రవరి15 వరకు ఆన్లైన్లో ఫీజు చెల్లించాలనికోరారు. యస్సీ, యస్టీ, బీసీ, ఈడబ్లూఎస్ వారు రూ.125, ఓసీలు రూ.200 చెల్లించాలన్నారు. హాల్ టిక్కెట్లను ఏప్రిల్ 8నుండి డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 16న అక్కెనపల్లి మోడల్ స్కూల్లో పరీక్ష ఉంటుందని తెలిపారు. పరీక్షలో ప్రతిభ కనబరిచిన వారికే అడ్మిషన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ℅వశ్రీఖఅస్రుఖుఎం.ఎప్రప్ర.ప్రశీజ .ఱఱ% అనే సైట్ లో అప్లికేషన్ నింపి ఆదర్శ పాఠశాలలో సబ్మిట్ చేయాలని కోరారు.

## ఎంఏ తెలుగు విద్యార్థులకు అభినందనలు



నవ తెలంగాణ - సిద్దిపేట

ఈ నెల 22న హైదరాబాదులోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ, శ్రీ శ్రీ కళా వేదిక, డా. బోయి భీమన్న సాహిత్య నిధి ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన యువజన కళా ఉత్సవ్ లో కళాశాలకు చెందిన ఎంఏ తెలుగు విద్యార్థులు పాల్గొన్నారు. ఆ విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రసాద్ సోమవారం అభినందించారు. విద్యార్థులు జి.శ్యామల, కె. నికిత, కె. ప్రవళిక, పి. సుజాత, సి హెచ్.శ్రీలత, యం. సాగర్ లు స్వయంగా రాసిన కవితలను గానం చేసి వినిపించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ కె.హుస్సేన్, తెలుగు శాఖ అధ్యాపకులు ఆర్. మహేందర్ రెడ్డి , అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.

## హుండీ ఆదాయం రూ.16 లక్షలు



నవ తెలంగాణ - సిద్దిపేట

స్థానిక మోహినిపుర వీధిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గత సెప్టెంబర్ 15 నుంచి ఈ నెల 30వ తేదీ వరకు 138 రోజులకుగాను హుండీ లెక్కింపు చేశారు. హుండీ ఆదాయం రూ.16,07,295 వచ్చిందని ఆలయ చైర్మన్ నగేష్ విష్ణు, ఆలయ ఈవో విశ్వనాథ శర్మ తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ ఆలయ అర్చక బృందం, దేవాదాయ, ధర్మాదాయ శాఖ సిద్దిపేట డివిజన్ పరిశీలకులు రంగారావుల సమక్షంలో వికాస తరంగిణి, శ్రీ సంతోషి మాత సేవా సమితి, రాజ రాజేశ్వరీ సేవా సమితి సభ్యులతో కూడిన భక్త బృందం హుండీల లెక్కింపులో పాల్గొన్నారని తెలిపారు.

## చేబర్తి ముదిరాజ్ సంఘం అధ్యక్షులుగా సురేష్ ముదిరాజ్



నవతెలంగాణ-మర్కూక్

మండల పరిధిలోని చేబర్తి గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షులుగా గుర్రాల సురేష్ ముదిరాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం చేబర్తి సర్పంచ్ ఎర్రబాగు అశోక్,ఉపసర్పంచ్ గుర్రాల స్వామిలు, ముదిరాజ్ సంఘ నాయకులు ఆయనను శాలువతో సన్మానించి,శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజుల అభ్యున్నతి కోసం తమవంతు అహర్నిశలు కృషిచేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు గ్యారా మల్లేశం, యూత్ అధ్యక్షులు కొంతం గణేష్, గందమల్ల తిరుపతి, జయరాం, మహేష్, తదితరులున్నారు.

# ప్రజావాణిలో సమస్యల వెల్లువ







నవతెలంగాణ మెదక్ రూరల్

ప్రజావాణిలో సమస్యలను వెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ రమేష్ అధికారులకు సూచించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి లో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి 52 అర్జీలను డీఆర్‌డీఓ శ్రీనివాస్, డీఎస్‌ఓ శ్రీనివాస్‌తో కలిసి స్వీకరించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కావాలని 10 విజ్ఞప్తులు, ధరణి, భూ సమస్యలకు సంబంధించి 27 విజ్ఞప్తులు, మిగతా 15 వివిధ శాఖలకు సంబంధించిన విజ్ఞప్తులు వచ్చాయి. వికలాంగుడికి ట్రైసైకిల్ అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ. యూనుస్ పాల్గొన్నారు.

**నవ తెలంగాణ కొండపాక :** ప్రజావాణిపై ప్రజలలో విశ్వాసం పెరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి అర్జిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో నమ్మకంతో జిల్లా నలుమూలల నుంచి తమ సమస్యలను విన్నవించుకోవడానికి ప్రజావాణికి వస్తారని, అంతే నమ్మకంగా వారి సమస్యలను వెంటనే పరిష్కరిస్తే న్యాయం చేసిన వాళ్లం అవుతామని జిల్లా అధికారులకు సూచించారు. ప్రజావాణి లో భూ సంబందిత, రెండు పడక గదుల ఇళ్ల, ఆసరా పింఛన్లు ఇతర మొత్తం కలపి 70 దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమం లో కలెక్టరేట్ ఎఓ అబ్దుల్ రహమాన్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

**నవతెలంగాణ-సంగారెడ్డి:** మంజీర స్పోర్ట్స్ క్లబ్ సంగారెడ్డి అధ్యక్షులు జి. మణయ్య అధ్యక్షతన సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్‌కు ఇండోర్ స్టేడియం, 400 మీటర్ల రన్నింగ్ ఏర్పాటుకు వినతి పత్రం సమర్పించారు. సందర్భంగా అధ్యక్షులు మణయ్య మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో సుమారు ఎన్నో ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలు, ప్రభుత్వ ప్రైవేటు జూనియర్ కళాశాలలు డిగ్రీ కళాశాలలు పీజీ కళాశాలలు, ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనారిటీ హాస్టల్లు ఉన్నప్పటికీ నేటికీ క్రీడల పరంగా లోటు కొట్టొచ్చినట్లు కనిపిస్తుందన్నారు. గతంలో పూర్వ మెదక్ జిల్లా కేంద్రం అయిన సంగారెడ్డిలో వివిధ స్పోర్ట్స్ అకాడమీలు ఉన్నందున ఇక్కడి నుంచి ఎందరో క్రీడాకారులు జాతీయ అంతర్జాతీయ స్థాయికి ఎదిగి వారి ప్రతిభను చాటారన్నారు. ప్రధాన కార్యదర్శి విఠల్ మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా కేంద్రంలో క్రీడా పాఠశాల ఏర్పాటు చేయాలన్నారు. అంబేద్కర్ క్రీడా ప్రాంగణంలో అన్ని క్రీడలకు చెందిన కోచ్ లో నియమించి జిల్లా కేంద్రంలో ప్రాంతీయ క్రీడ అకాడమీలను ఏర్పాటు చేయించి, తగిన వసతులు కల్పించాలన్నారు. కార్యక్రమంలో క్ వెంకట హరి హర కిషన్, మొగులయ్య, మల్లయ్య, బీరయ్య ముజీబ్, లక్ష్మణ్ కుమార్, ద్వారకానాథ్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి





ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సంజు కుమార్

నవ తెలంగాణ-సిద్దిపేట

పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సంజు కుమార్ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా పట్టణ కేంద్రంలో కొత్త బస్టాండ్ వద్ద రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను ఎస్ఎఫ్ఐ నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ లు రాకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ విడుదల కాకపోవాడంతో ప్రవేట్ కళాశాలలో యజమానులు విద్యార్థుల వద్ద ఫీజులు వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ కు, మంత్రి హరీశ్ రావుకు వినతి పత్రాలు ఇచ్చిన ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేదన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి నిరుపేద విద్యార్థులను ఆదుకోవాలని, పెండింగ్ లో ఉన్న డబ్బులను విడుదల చేయాలని కోరారు. లేనిపక్షంలో మంత్రి క్యాంప్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి సంతోష్, టౌన్ నాయకులు అంజి, అరవింద్, మధు, ప్రశాంత్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-మెదక్ టౌన్

ఫిబ్రవరి 5న జరుగుతున్న రాష్ట్ర బడ్జెట్ సమావేశంలో విద్యా రంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సంతోష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా రంగానికి నిధులు కేటాయించకుండా విద్యను తుంగలో తొక్కేసే కుట్ర చేస్తున్నారని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరానికి సరిపడా నిధుల కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న రూ.3,500 కోట్ల స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలన్నారు. విద్యార్థులకు స్కాలర్షిప్ లేక విద్యార్థులు చదువు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. బడ్జెట్లో విద్యా రంగానికి 30 శాతం నిధులు కేటాయించకపోతే ఫిబ్రవరి 4, 5వ తేదీలలో డివిజన్ కేంద్రాలలో ధర్నాలు చేస్తామన్నారు. పెద్ద ఎత్తున విద్యార్థులను కదిలించి ప్రగతి భవన్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ ఉపాధ్యక్షులు జగన్ పాల్గొన్నారు.

## శస్త్ర చికిత్స ద్వారా 5.5 కిలోల కణతి తొలగింపు



నవ తెలంగాణ-దుబ్బాక

రెండేళ్లుగా తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతున్న ఓ మహిళకు శస్త్ర చికిత్స చేసి కణతిని తొలగించారు దుబ్బాక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వైద్యులు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.హేమరాజ్‌సింగ్ తెలిపిన వివరాల ప్రకారం... దౌల్తాబాద్‌కు చెందిన బి.రాధిక (38) గత రెండేళ్లుగా తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతూ అనేక ఆసుపత్రులు తిరిగి చివరికి దుబ్బాక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చేరారు. పరీక్షలు చేయగా ఆమె గర్భసంచికి ఆనుకొని (18ఱ22ఱ15 సెంటీమీటర్ల వ్యాసార్థం కలిగి 5.5 కిలోల బరువున్న ) 'లార్జ్ ఫైబ్రాయిడ్' గడ్డ ఉందని గుర్తించామన్నారు. సుమారు గంటన్నర పాటు శ్రమించి శస్త్ర చికిత్స ద్వారా కణితిని విజయవంతంగా తొలగించామని డా.హేమరాజ్ సింగ్ చెప్పారు. రాధిక ఆరోగ్యంగా బాగుందన్నారు. డాక్టర్లను,వైద్య సిబ్బందిని రాధిక కుటుంబీకులు, పలువురు అభినందించారు. అనస్తీషియా డా.రాఘవేందర్, ఆరోగ్యశ్రీ శ్రీహరి, వైద్య సిబ్బంది ఉన్నారు.



## విద్యార్థులు మంచి మార్గాన్ని ఎంచుకోవాలి



నవ తెలంగాణ-మిరు దొడ్డి

విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి చేస్తున్న కృషి అభినందనీయమని, విద్యార్థులు ఉన్నతంగా చదివి మంచి మార్గాన్ని ఎంచుకోవాలని ఎంపీపీ సాయిలు, ఆత్మ కమిటీ చైర్మన్ భాస్కర చారి, డిసిసిబి డైరెక్టర్ వెంకటయ్య అన్నారు. సోమవారం ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఎంపీ సొంత డబ్బులతో అందించడం హర్షణీయమన్నారు. మిరుదొడ్డి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం లేక ఇబ్బందులు పడుతున్నారని కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ ఎంపీ దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి కళాశాల విద్యార్థులకు తన సొంత డబ్బులతో మధ్యాహ్న భోజనాన్ని సమకూర్చారు. విద్యార్థులకు మెరుగైన భోజన వసతిని కల్పించడం పట్ల కళాశాల విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని, రాబోయే పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో, ఏఎంసీ చైర్మన్ సత్యనారాయణ, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు బాలరాజు, బాల నరసింహులు, శంకర్, సుకురీ లింగం అంజిరెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-కొండపాక

హమాలీ కార్మికులందరికీ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి కార్మికులందరికీ సంక్షేమ పథకాలు అందించాలని సిద్దిపేట జిల్లా హమాలీ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) అధ్యక్షులు మామిడాల కనకయ్య డిమాండ్ చేశారు. సోమవారం మండల కార్యాలయ ఆవరణలో హమాలీ కార్మికుల మండల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మామిడాల కనకయ్య, సీఐటీయూ మండల కార్యదర్శి అమ్ముల బాల్ నర్సయ్య మాట్లాడుతూ కార్మికులు చేస్తున్న పనికి కనీస కూలీ రేట్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హమాలీ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని తెలిపారు. కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, కార్మికులందరికీ ప్రభుత్వమే గుర్తింపు కార్డులు ఇచ్చి, పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా కల్పించాలన్నారు. మండలంలో కార్మిక నాయకులు, యజమాని, వ్యాపారులు, ఆసాములను పిలిపించి చర్చల ద్వారా ఒకే కూలీ రేటు అమలు చేయాలని కోరారు. అర్హులైన హమాలీ కార్మికులందరికీ తమ గ్రామాలలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించాలన్నారు. ఇంటి స్థలం ఉన్న వారికి రూ.ఐదు లక్షలు ఇవ్వాలన్నారు. 50 సంవత్సరాలు పైబడిన కార్మికులందరికీ రూ.5 వేల పెన్షన్ మంజూరు చేయాలన్నారు. ప్రమాద బీమా రూ.10 లక్షలు, సాధారణ మరణం చెందితే రూ.2 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తహసీల్దార్ రామేశ్వరానికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు హమాలీ కార్మికులు ఎర్రబోయిన కనకయ్య,దొమ్మటరోడ్ల శ్రీనివాస్,బక్కి ఎల్లయ్య, గడ్డమీద ఐలయ్య, ముత్యాల కొమురయ్య, మేకల మల్లేశం,గుమ్మడిదల లింగయ్య,గంధమాల సురేష్,బర్మ యాదయ్య, డాకి విష్ణు,సుండు యాదయ్య,మేకల ప్రశాంత్, ముత్యాల మల్లయ్య,పెరుగు శ్రీనివాసు, జంగిటి కనకయ్య, ఎర్రబోయిన నర్సింలు పాల్గొన్నారు.

## కంటి వెలుగుతో ఎందరికో వెలుగు





నవతెలంగాణ -గజ్వేల్

కంటి వెలుగు కార్యక్రమం ఎందరికో వెలుగును ఇస్తోందని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి అన్నారు. సోమవారం రెండో వార్డు కౌన్సిలర్ బాలమని శ్రీనివాస్‌రెడ్డితో కలిసి కంటి వెలుగు శిబిరాన్ని ఆయన పరిశీలించారు. కంటి సమస్యలతోని తెలంగాణలో అనేకమంది పేదలు ఇబ్బందులు గురవుతున్నారని తెలుసుకొని ముఖ్యమంత్రి కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమం తీసుకొచ్చారన్నారు. దీని ద్వారా మొదటి దశ రెండో దశలో కంటి వెలుగు కార్యక్రమంలో అనేకమంది పేదవారికి కంటి సమస్యలు దూరం అవుతున్నాయి అన్నారు. కంటి అద్దాలు పంపిణీ చేస్తున్నారన్నారు. ఆపరేషన్ సైతం ప్రభుత్వం చేయిస్తుందన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా గొప్పగా ఆలోచన చేయడం సీఎం కేసీఆర్‌కే సాధ్యమవుతుందన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని రెండో వార్డులో కంటి సమస్యలున్నవారు వెంటనే పరిష్కరించుకోవాలని, వారం రోజులపాటు ఇక్కడే ప్రత్యేక క్యాంపు ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ బాలమని శ్రీనివాస్ రెడ్డి. మార్కెట్ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**నవతెలంగాణ-దుబ్బాక రూరల్:** పూర్తిస్థాయిలో అంధత్వాన్ని నిర్మూలించేందుకే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ అన్నారు. సిద్ధిపేట జిల్లా దుబ్బాక మండలం తిమ్మాపూర్ గ్రామంలో సోమవారం దుబ్బాక ఎంపీపీ కొత్తపుష్పాలత కిషన్ రెడ్డి , జడ్పీటీసీ రవీందర్ రెడ్డి,ఎంపీటీసి రామవరం మాధవి,గ్రామ సర్పంచ్ తీగల మంజుల గౌడ్,తిమ్మాపూర్ పీహెచ్సి వైద్యాధికారి డా.. భార్గవిలతో కలిసి రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంధత్వాన్ని రూపుమాపేందుకు కంటి వెలుగు కార్యక్రమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు.ఈ సదవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగిం చుకో వాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో తిమ్మాపూర్ గ్రామ పంచాయతీ పాలకవర్గం,పద్మనాభునిపల్లి సర్పంచ్ పర్వారాములు,తిమ్మాపూర్ పీహెచ్సి సిబ్బంది,ఏఎన్ఎం,ఆశ వర్కర్లు, గ్రామస్తులు ఉన్నారు

## నామమాత్రంగా సర్వసభ్య సమావేశం



నవతెలంగాణ-ములుగు

గ్రామాలలోని సమస్యలను పరిష్కరించేందుకు సర్వసభ్య సమావేశం నిర్వహిస్తుంటారు. ములుగు మండల సర్వసభ్య సమావేశం అవేవీ పట్టనట్టుగా నామమాత్రంగా సోమవారం ఎంపీపీ పెద్దబాల్ లావణ్య గౌడ్ అధ్యక్షతన అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి సర్పంచులు గైర్హాజరయ్యారు. సర్వసభ్య సమావేశానికి క్షీరసాగర్ ఎంపిటిసి కొన్యాల మమతా బాల్రెడ్డి కొత్తూరు ఎంపీటీసీ దూరం పోచమ్మ నర్సాపూర్ ఎంపీటీసీ నవ్య శ్రీ రాజేందర్ రెడ్డి హాజరయ్యారు. అధికారులు వారి వారి ఎజెండాలు చదివి వినిపించి వెళ్లిపోయారు . 20 నిమిషాల లోపు సర్వేసభ్య సమావేశాన్ని తూతూ మాత్రగా నిర్వహించారు. గ్రామాలలోని సమస్యలను సభా దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాల్సిన సర్పంచులు రాకపోవడం గమనారం ఏదేమైనా ములుగు మండలంలో ప్రజాప్రతినిధులమధ్య సమన్వయ లోపం ఉన్నట్లు కొట్టొచ్చినట్లు కనిపించింది. ఈ కార్యక్రమంలో వంటిమామిడి మార్కెట్ చైర్మన్ జహంగీర్ తాసిల్దార్ ప్రవీణ్ రెడ్డి ఎంపీడీవో వెంకటేశ్వర్ రెడ్డి వ్యవసాయ అధికారి ప్రగతి, పశు వైద్యాధికారి పల్లవి ,గౌరారం సంతోష్ కుమార్ ,ఐకెపి ఎపిఎం శైలజ పాల్గొన్నారు ఎంఈఓ ఉదయ భాస్కర్ రెడ్డి వివిధ శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

## ఇందుప్రియాల్ వీఆర్ఏ మృతి



నవ తెలంగాణ-దౌల్తాబాద్

మండల పరిధిలోని ఇంద్రుప్రియాల్ గ్రామానికి చెందిన వీఆర్ఏ సంభాగ రాములు(32) హైదరాబాద్‌లోని నీమ్స్ ఆస్పత్రిలో గుండెపోటుతో చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతుడికి భార్య పిల్లలు ఉన్నారు. ఇందుప్రియాల్ గ్రామ సర్పంచ్ సూరంపల్లి శ్యామల కుమార్ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

## న్యాక్ ఈ-మెయిల్‌కు విద్యార్థులు స్పందించండి



నవతెలంగాణ-జోగిపేట

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవి ద్యాలయం న్యాక్ గుర్తింపు సాధించడంలో విద్యార్థులు భాగస్వాములు కావాలని యూనివర్సిటీ అభ్యాసక సహాయ కేంద్రం ప్రిన్సిపాల్ డాక్టర్ పి. అడవి రాజు, కోఆర్డినేటర్ ఏ గోపాల్ కోరారు. సోమవారం స్థానిక కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. విద్యార్థులకు న్యాక్ నుంచి ఈమెయిల్ వస్తుందని, ఆ ఈ మెయిల్స్‌కు తక్షణం స్పందించాలని సూచించారు. అందులో 20 ప్రశ్నలతో కూడిన ఈ మెయిల్ వస్తుందని విద్యార్థులు కనీసం రెండు రోజులకు ఒకసారి ఈ-మెయిల్ చూసుకోవాలని కోరారు. నాక్ గుర్తింపు అంచనాలో భాగంగా యూనివర్సిటీ అందించే సేవలకు విద్యార్థుల అభిప్రాయాలు తెలుసుకునేందుకు నాక్ ప్రశ్నావళిని ఈమెయిల్ ద్వారా పంపుతుందని, ఈమెయిల్ అందుకున్న విద్యార్థులు ఆ ప్రశ్నలకు తగిన జవాబులు గుర్తించి తిరిగి పంపాలన్నారు. సులువైన ఇంగ్లీషులో 20 ప్రశ్నలు ఉంటాయని, ఆయా ప్రశ్నలకు కింద ఉన్న సమాధానాల్లో ఒక దాని పైన క్లిక్ చేశాక సబ్మిట్ పై క్లిక్ చేయాలని కౌన్సిలర్లు అందరూ విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు ఎటువంటి అనుమానాలు ఉన్న అభ్యాసక సహాయ కేంద్రంలో సంప్రదించాలని కోరారు. న్యాక్ నుండి విడతల వారీగా విద్యార్థులకు ఈమెయిల్ వస్తాయని, క్రమం తప్పకుండా ఈమెయిల్స్ చూస్తూ ఉండాలని తెలిపారు, వివరాలకు అభ్యాసక సహాయ కేంద్రంలోని చరవాణి ద్వారా 7382929780 సమాచారం తెలుసుకోవాలని తెలిపారు.

## ఘనంగా ముగిసిన వాలీబాల్ టోర్నమెంట్



నవతెలంగాణ-పటాన్‌చెరు

పటాన్‌చెరు పట్టణంలోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన జీఎంఆర్ ఓపెన్ టు ఆల్ వాలీబాల్ టోర్నమెంట్ ముగింపు పోటీలు ఆదివారం రాత్రి ఘనంగా ముగిశాయి. ముగింపు కార్యక్రమానికి పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. భవిష్యత్తులో మరిన్ని పోటీలు నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు. పటాన్‌చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ విజయ్ కుమార్, మైత్రి క్రికెట్ క్లబ్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పేరు చెప్పి..



- మా ప్లాట్లను కాజేయాలని చూస్తున్నారు
- పోలీసులకు లక్ష్మీపురం కాలనీ వాసుల ఫిర్యాదు

నవతెలంగాణ-రామచంద్రాపురం

పెద్ద మనుషుల పేర్లు చెప్పి అక్రమంగా, దౌర్జన్యంగా తమ ప్లాట్లను కాజేస్తున్నారని కొల్లూరులోని లక్ష్మీపురం కాలనీ అసోసియేషన్ సభ్యులు సోమవారం ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణకు చెందిన ఓ పెద్ద మంత్రి పేరు చెప్పి తమ ప్లాట్లను కాజేయాలని చూస్తున్నారని, గూండాలను పెట్టి తమ ప్లాట్లలోకి అక్రమంగా ప్రవేశిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం తమ పాట్ల వద్ద జేసీబీలతో కొందరు చేస్తున్న పనులను ప్లాట్ ఓనర్స్ అడ్డుకుని.. రామచంద్రాపురం పోలీస్ స్టేషన్‌లో సీఐ సంజయ్ కుమార్‌కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఓనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సత్తయ్య, నర్సింహమూర్తి, సుబ్రహ్మణ్యం, మల్లేశ్, శ్రీకాంత్ రెడ్డి తదితరులు మాట్లాడుతూ.. కొల్లూర్‌లోని సర్వే నంబర్లు 172 నుంచి 190 వరకు ఉన్న లక్ష్మీపురం లే అవుట్‌లో 1984 లోనే చిన్న, మధ్య తరగతికి చెందిన తాము ప్లాట్లను కొనుక్కున్నామన్నారు. దాదాపు 1500 మంది పేదలు పైసా పైసా కూడబెట్టిన సొమ్ముతో ప్లాట్లు కొనుగోలు చేశామన్నారు. అయితే నేడు భూముల ధరలు పెరగడంతో తమ ప్లాట్లను కబ్జాచేసేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. తాము ఆ స్థలాన్ని కొన్నామని తప్పుడు పత్రాలు చూపిస్తూ పేదలు, వద్దుల ప్లాట్లను కాజేసేందుకు కుట్రలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఓ మంత్రి తమకు అండగా ఉన్నాడని బెదిస్తున్నారని, గతంలో తాము చుట్టూ వేసిన ఫెన్సింగ్‌ను సైతం రాత్రికి రాత్రే తొలగించారన్నారు. పలు దఫాలుగా తమ ప్లాట్లను ఆక్రమించుకునేందుకు కొంతమంది బడా బాబులు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారని.. ఇప్పటికైనా వారిపై చర్యలు తీసుకొని ప్లాట్ ఓనర్స్‌కి న్యాయం చేయాలని పోలీసులను కోరారు. త్వరలోనే సీఎం కేసీఆర్‌ని కలిసి తమపై జరుగున్న కుట్రల గురించి విన్నవించుకుంటామని, ప్రాణాలు పోయినా తమ ప్లాట్లను వదులుకోమని వారు స్పష్టం చేశారు.

## జాతర్లు, ఉత్సవాలు తెలంగాణ సంప్రదాయాలకు ప్రతీక


నవతెలంగాణ-పటాన్‌చెరు



జాతర్లు, ఉత్సవాలు తెలంగాణ సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తాయని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ తెలిపారు. పటాన్‌చెరు మండలం పెద్దకంజర్ల గ్రామంలో గల తోట్ల మల్లికార్జున స్వామిని సోమవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నీలం మధు ముదిరాజ్‌ను ఘనంగా సత్కరించారు. గ్రామల్లో ఇలాంటి ఉత్సవాలు, జాతర్లు నిర్వహిస్తుండడంతో అందరు సుభిక్షంగా ఉంటారని అందరూ నమ్ముతారని తెలిపారు. ప్రజలు సుఖసంతోషాలతో ఉండేలా మల్లికార్జునస్వామి చూడాలని ఆయన కోరుకున్నట్లు తెలిపారు. జాతర్లు, ఉత్సవాలు తెలంగాణ సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తాయని మధు తెలిపారు. నాయకులు మల్లారెడ్డి, నరేష్‌రెడ్డి, సత్తిరెడ్డి, అశోక్ రెడ్డి,లక్ష్మణ్,సతీష్, నాగ భూషణం, ముత్యాలు, నిరంజన్,రమేష్, ఎస్ఎంఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.


# నవతెలంగాణ

2



సంగారెడ్డి

మంగళవారం 31 జనవరి 2023


## 'సంఘం శరణం గచ్ఛామి'ని అధికారికంగా నిర్వహించాలి

నవతెలంగాణ-సంగారెడ్డి



కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లాలో అంబేద్కర్ జీవితం 'సంఘం శరణం గచ్ఛామి' నాటక ప్రదర్శనను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని కోరుతూ జిల్లా సోషల్ వెల్ఫేర్ డిడి జగదీష్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్ మాట్లాడుతూ.. అంబేద్కర్ జీవితం, లక్ష్యాలు, ఆశయాలపై రూపొందించిన 'సంఘం శరణం గచ్ఛామి' కళారూప ప్రదర్శనను మహనీయుల జయంతుల సందర్భంగా జిల్లాలో ప్రభుత్వం ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించాలన్నారు. మహనీయుల స్ఫూర్తిని ప్రజల లోకి తీసుకెళ్లేందుకు ఈ కళారూప ప్రదర్శన ఎంతగానో ఉపయోగపడు తుందన్నారు. జిల్లాలోని నారాయణఖేడ్, అందోల్, పటాన్చెరువు, జహీరాబాద్, సంగారెడ్డి, సదాశివపేట, కొండాపూర్, వట్‌పల్లి, మొగుడంపల్లి ఇతర మండలాల్లో కళారూప ప్రదర్శన నిర్వహించాలని డిమాండ్ చేశారు. దళిత్ సీనియర్ నాయకులు రిటైర్డ్ ప్రిన్సిపాల్ అనంతయ్య, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు పి.అశోక్ సామాజిక సంఘాల నాయకులు బసవరాజ్, భానుతేజ, సురేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.



## బీరప్ప ఆలయానికి రూ.2 లక్షల విరాళం

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

బొల్లారంలో నిర్మిస్తున్న బీరప్ప దేవాలయానికి బీఆర్ఎస్‌రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ రూ.2 లక్షల విరాళం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేవాలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తానన్నారు. ప్రజలు ఎక్కవడికి వెళ్లినా సాదరంగా ఆహ్వానం పలకుతూ ఆదరిస్తున్నారని.. వారికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానన్నారు. కౌన్సిలర్లు బీరప్ప యాదవ్, శ్రీకాంత్ యాదవ్, యాదగిరి, నారాయణ, మల్లేష్, సాయికుమార్, శ్రీనివాస్, కృష్ణ శంకర్, కుర్మ సంఘం సభ్యులు, ఎస్ఎంఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.



## వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

మున్సిపాల్టీలోగల పోచమ్మ బస్తీకి చెందిన బీటెక్ స్టూడెంట్ చాకలి మధు యాక్సిడెంట్‌కు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కాగా ఈ విషయాన్ని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ దృష్టికి ఎస్ఎంఆర్ సభ్యులు తీసుకెళ్లారు. దీంతో ఆయన వెంటనే స్పందించి.. రూ.10,000 ఆర్థిక సాయం అందజేశారు. అందుకుగాను బాధితుడి కుటుంబ సభ్యులు నీలం మధు ముదిరాజ్‌కి కృతజ్ఞతలు తెలపారు. శంకర్, మచ్చ శ్రీనివాస్, లోకేష్ బాబు,మైలారం శ్రీనివాస్, విష్ణుచారి, హరిబాబు, మురళీకృష్ణ, కాజిపల్లి అజార్ పాల్గొన్నారు.



## కుష్టు రోగులకు దుప్పట్లు, మందుల పంపిణీ

నవతెలంగాణ-జోగిపేట

జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమంలో భాగంగా సోమవారం జోగిపేట పట్టణంలోని క్యాథలిక్ చర్చిలో కుష్టు రోగులకు దుప్పట్లు, మందులను పంపిణీ చేశారు. సంగారెడ్డిలోని నేస్తం గ్రూప్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారుగా 30 మంది కుష్టు రోగులకు దుప్పట్లు, మందులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కుష్టు నివారణ అధికారి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. కుష్టు రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కుష్టి రోగులకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకారం అందిస్తుందన్నారు. కుష్టు రోగులకు నేస్తం గ్రూపు వారు సహకారం అందించడం అభినందనీయమన్నారు. సంగారెడ్డిలోని రిటైర్డ్ వైద్యాధికారి లక్ష్మీనారాయణ ప్రతీయేడు రూ.10 వేల ఆర్థిక సాయం అందజేస్తున్నారన్నారు. డీపీఎం మారుతి, ప్రతాప్ గౌడ్, లయన్స్ క్లబ్ జోన్ చైర్మెన్ రాంబాబు, సంగారెడ్డి నేస్తం గ్రూపు సభ్యులు ప్రకాష్ రెడ్డి, వెంకటేశ్వర్లు, అంజయ్య, విప్లవరెడ్డి, డాక్టర్ రామ్‌రెడ్డి, చర్చి ఫాదర్ ఫ్లారెన్స్ తదితరులు పాల్గొన్నారు.



## ఛలో హైదరబాద్‌ను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-జిన్నారం, ఐడీఏబొల్లారం

అర్హులైన కార్మికులందరికీ ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ.. ఫిబ్రవరి 9న నిర్వహించ తలపెట్టిన ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కే.రాజయ్య విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం జిన్నారం మండలం ఖాజిపల్లి గ్రామంలో ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అర్హులైన కార్మికులందరికీ ఇండ్ల స్థలాలు, డబుల్ రూం ల కేటాయింపు కోసం పోరాటాలు ఉధృతం చేస్తామన్నారు. అర్హుఅలైన కార్మికులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, డబుల్ బెడ్ రూమ్‌లు కూడా కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఫిబ్రవరి 3న మున్సిపల్, తహిల్దర్ అఫీస్‌ల వద్ద ధర్నాలు చేస్తామన్నారు. చంద్రశేఖర్, పలువురు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## రేజింతల్‌లో వైభవంగా పడిపూజ

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని రేజింతల్ గ్రామంలో సోమవారం శివస్వాములు మహాపడిపూజను ఘనంగా నిర్వహించారు. నిష్టనియమాలతో జరిగిన ఈ పూజలో న్యామతబాద్, న్యాల్‌కల్, డప్పుర్, హద్నూర్, చాల్కి, అత్నూర్, మెటల్ కుంట గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దీంతో మధ్యాహ్నం నుంచి శివనామస్మరాలతో, భజన కీర్తనలతో, భక్తి పాటలతో శివలింగానికి పండ్లు, పూలు ప్రసాదాన్ని సమర్పించారు. అభిషేకంతో పడిపూజ పూజారి సిద్దు స్వామి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. శివ స్వాములకు, ప్రజలకు అన్నదాన ప్రసాదాలు ఏర్పాటు చేశారు. ఈ పూజా కార్యక్రమంలో రేజింతల్ యువకులు సాయి అరుణ్ రెడ్డి, రేజింతల్ శివ స్వాములు విట్టల్, దశరథ్, పాండు, కె .గణేష్, మల్లన్న, ఆయా గ్రామాల శివ స్వాములు ఉన్నారు.

# మహాత్ముడికి ఘన నివాళ్లు



పటాన్‌చెరు..



జోగిపేట..



జిన్నారం..

నవతెలంగాణ-పటాన్‌చెరు

అహింసా మార్గం ద్వారా ప్రపంచంలో ఏదైనా సాధించవచ్చని నిరూపించిన మహోన్నత వ్యక్తి జాతిపిత మహాత్మా గాంధీ అని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మహాత్మగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని.. పటాన్‌చెరు పట్టణంలోని గాంధీథీమ్ పార్కులో గల గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. దేశానికి జాతిపిత చేసిన సేవలను స్మరించుకున్నారు. కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ విజయ్ కుమార్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, పృథ్వీరాజ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**జోగిపేట :** యువత గాంధీ అడుగుజాడల్లో నడవాలని జోగిపేట మున్సిపల్ కౌన్సిలర్లు సురేందర్ గౌడ్, చిట్టిబాబు, శంకర్, హరికృష్ణ గౌడ్ లు అన్నారు. సోమవారం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా స్థానిక పార్టీ కార్యాల యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మాజీ కౌన్సిలర్ శరత్ బాబు, కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్, మధు, రాజశేఖర్, యాదగిరి, శ్రీను, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ ఆధ్వర్యంలో...**

క్లాక్ టవర్‌లో మహత్మ గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మార్కెట్ మాజీ చైర్మెన్ నాగభూషణం, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సార శ్రీధర్, ఆత్మ డైరెక్టరు మహేష్ యాదవ్, చాపల వెంకటేశం, శంకర్, శ్రీనివాస్, నర్సింలు, యాదగిరి పాల్గొన్నారు.

**ఐడిఏబొల్లారం :** బొల్లారం మున్సిపాల్టీ పరిధిలో మహాత్మా గాంధీ వర్ధంతిని సోమవారం బీఆర్ఎస్ యువత నాయకులు ఘనంగా నిర్వహించారు. బీ.సీ కాలనీలో మహాత్ముడి విగ్రహానికి మున్సిపల్ బీఆర్ఎస్ యువత నాయకుడు వి.ప్రవీణ్ రెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగామాట్లాడుతూ.. స్వదేశీ, స్వావలంబన మార్గాన్ని అనుసరించి దేశాన్ని స్వావలంబ నగా మార్చడానికి ప్రజలను ప్రేరేపించిన మహోన్నత వ్యక్తి గాంధీజీ అని కొనియాడారు.నాయకులు వెంకట య్య సత్యనారాయణ, వెంకట్ , శ్రీనివాస్ చారీ, కుమార్, నర్సింహ, నాగరాజు, ఏమనుయేల్, జోసెఫ్,శివ, కాలనీ వాసులు పాల్గొన్నారు.

**సంగారెడ్డి :** ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పులమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షుడు శ్రీధర్ మహేంద్ర మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమర యోధుడు, అహింస మూర్తి మహాత్మా గాంధీ అని కొనియాడారు. నేటి సమస్యలపై గాంధీ స్ఫూర్తితో అహింస మార్గం ద్వారా ఉద్యమించాలన్నారు. ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి ఉపాధ్యక్షుడు సజ్జద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మహేష్ కుమార్, సహా కార్యదర్శి శ్రీకాంత్, కార్యవర్గ సభ్యులు సాయి పాల్గొన్నారు.

**జిన్నారం :** జాతిపిత మహాత్మా గాంధీ చూపిన మార్గం సదా ఆచరణీయమని జిన్నారం మండల పరిషత్ అధ్యక్షులు దమ్మగౌని రవీందర్ గౌడ్ అన్నారు. బాపూజీ వర్ధంతి సందర్భంగా సోమవారం మండల పరిషత్ కార్యాలయంలోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఉపసర్పంచ్ రవి, మహేష్, విజయ భాస్కర్‌రెడ్డి, సాయిలు, సురేష్, ప్రవీణ్ చారి, సుధాకర్, మోహన్, మల్లేష్, కార్యాలయ సిబ్బంది నాయకులు పాల్గొన్నారు.

జిన్నారం మండలం జంగంపేట గ్రామంలోని పంచాయతీ ఆవరణలో గల గాంధీజీ విగ్రహానికి బీఆర్ఎస్ రాష్ట్ర నేత వెంకటేష్ గౌడ్ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ సేవలను ఆయన కొనియాడారు. సర్పంచ్ వెంకటయ్య, ఉపసర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, పంచాయతీ పాలకవర్గం ప్రతినిధులు పాల్గొన్నారు.

మహాత్మా గాంధీజీ వర్ధంతి సందర్భంగా సోమవారం జిల్లా వ్యాప్తంగా బాపూజీ చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. అహింసా మార్గంతో ఏదైనా సాధించొచ్చు అని నిరూపించిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. నేడు నెలకొన్న సమస్యలపై ఆయన స్ఫూర్తితో అహింసా మార్గం ద్వారా పోరాడాలని పిలుపునిచ్చారు.



ఐడిఏబొల్లారం..



సంగారెడ్డి..







# మంచి మాటలతో స్వాంతన

- మనస్తత్వవేత్త శివాని కోహ్లి

నవతెలంగాణ-పటాన్‌చెరు

నచ్చజెప్పడం అనేది ఒక కళ అని, మంచి మాటల ద్వారా ఎంతో ఒత్తిడికి లోనైన లేదా మానసిక రుగ్మతలతో బాధపడే వారికి కూడా స్వాంతన చేకూర్చవచ్చని హెూప్ ట్రస్టుకు చెందిన మనస్తత్వవేత్త శివాని కోహ్లి అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ ఆధ్వర్యంలో 'వ్యసనాలను అర్థం చేసుకుని మార్చడం' అనే అంశంపై సోమవారం నిర్వహించిన ఒకరోజు కార్యశాలలో ఆమె ప్రధాన వక్తగా పాల్గొన్నారు. సైకాలజీ విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతు ఆరోగ్యం, అభివృద్ధి, అర్థవంతమైన, మానసిక రుగ్మతల నివారణకు నిర్వహించే స్వాంతన వృత్తిపరమైన కౌన్సెలింగ్‌గా ఆమె అభివర్ణించారు. వర్తమానాన్ని ప్రభావితం చేసే గతానుభవాల నుంచి ఆలోచనలు, భావాలకు ఒక స్పష్టత తేవడానికి కౌన్సెలింగ్ సహాయపడుతుందన్నారు. తీవ్రమైన ఆందోళనలకే కాక చిన్నపాటి ఉలికిపాటు ఉన్నవారికి కూడా అపోహలు, వాస్తవాలను వివరించి నచ్చజెప్పవచ్చని కోహ్లి తెలిపారు. కౌన్సెలర్లతో ఆందోళనలను పంచుకోవడం బలహీనత కాదని ఆమె స్పష్టీకరించారు. ఒకరి సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి కూడా కౌన్సెలింగ్ సహపడుతుందన్నారు. ముందుగా, మానసిక రుగ్మతతో బాధపడేవారి ప్రవర్తనను తెలుసుకుని, వారిని మార్చడానికి ప్రయత్నించాలని శివాని సూచించారు. తొలుత, గీతం యోగ్యతాభివృద్ధి బృందం (కాంపిటెన్స్ డెవలప్మెంట్ టీమ్) సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యశాల లక్ష్యాలు, దాని ప్రాముఖ్యతలను నిర్వాహకురాలు డాక్టర్ రూత్ జెడ్ హాజెల్ వివరించారు. కెరీర్ ఫుల్ఫిల్మెంట్ అధికారి డాక్టర్ రమాకాంత్ బాల్ అతిథిని స్వాగతించారు. యోగ్యతాభివృద్ధి బృందం సంచాలకుడు డాక్టర్ రోజీనా మాథ్యూ, జీసీజీసీ సంచాలకుడు డాక్టర్ నాతి వేణుకుమార్ ల పర్యవేక్షణలో ఈ కార్యశాలను నిర్వహించారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించడంపై సంబంధిత అధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల అర్జీదారుల నుంచి వచ్చిన 88 దరఖాస్తులను అదనపు కలెక్టర్లు రాజర్షి షా, వీరారెడ్డిలతో కలిసి ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజావాణిలో వచ్చిన అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని ఆదేశించారు. ఆయా అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు ఇచ్చి.. తమ పరిధిలో పరిష్కరించ గలిగినవి వెంటనే పరిష్కరించాలని సూచించారు. పరిష్కారం కానట్లయితే అందుకు కారణం సంబంధిత ఆర్జీదారుకు స్పష్టంగా వివరించాలన్నారు. ప్రజావాణికి సంబంధించిన ఆయా శాఖ ల రిజిస్టర్ లలో అప్‌డేట్ చేయాలని సూచించారు. సమస్యల పరిష్కారంలో జాప్యం చేయొద్దన్నారు. కాగా భూ సమస్యల పరిష్కారం, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మంజూరీ,ఆసరా పింఛన్లు, స్వయం ఉపాధి కల్పనకు రుణం మంజూరీ,ఉపాధి చూపాలని, పిడుగు పాటుకు మరణించిన మేకలకు నష్ట పరిహారం ఇప్పించాలని,ఫ్రీడం ఫైటర్ కేటగిరీలో ఇస్తున్న పింఛన్ ఆగిపోయిందని,తిరిగి పునరుద్ధించాలని, తదితరాలపై అర్జీదారులు దరఖాస్తులు అందజేశారు. వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఒ తదితరులు పాల్గొన్నారు.

## ఈత చెట్ల పెంపకానికి డ్రిప్ మంజూరు చేయండి

- కలెక్టర్‌కు కల్లుగీత కార్మిక సంఘం వినతి

నవతెలంగాణ-సంగారెడ్డి



ఈత చెట్ల పెంపకానికి డ్రిప్ మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ శరత్‌కి కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. బోర్పట్ల కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘానికి ఈత, తాటి చెట్ల పెంపకం కోసం ప్రభుత్వం కేటాయించిన మూడెకరాల భూమిలో సుమారు 2500 ఈత చెట్లు నాటడం జరిగిందన్నారరు. ఈ చెట్లకు డ్రిప్పు సౌకర్యం లేక పోవడంతో నీరంత వృథాగా వెళ్తుతున్నదన్నారు. ప్రతీ చెట్టుకు నీరందే విధంగా ప్రభుత్వం డ్రిప్పు మంజూరు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్‌లో కల్లుగీత కార్మికుల సంక్షేమం కోసం, గౌడ కులస్తుల అభివృద్ధి కోసం ఐదు వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. గతంలో కేటాయించిన బడ్జెట్‌ను వెంటనే గీత కార్పోరేషన్‌కు విడుదల చేయాలన్నారు.జిల్లాలో దరఖాస్తు చేసుకుని పెండింగ్ ఉన్న టిఎఫ్‌టి లైసెన్సులను వెంటనే ఇవ్వాలన్నారు. ప్రభుత్వం గీత కార్మికులకు ఇచ్చిన హామీ ప్రకారం అందరికీ ద్విచక్ర వాహనాలు పంపిణీ చేయాలని కలెక్టర్ ద్వారా ముఖ్యమంత్రికి వినతి పత్రాన్ని పంపినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ జంగన్న గౌడ్ జిల్లా కమిటీ సభ్యులు రామా గౌడ్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, కృష్ణా గౌడ్, సత్య గౌడ్, చెన్నా గౌడ్ శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన కాలనీల్లో సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు



నవతెలంగాణ-పటాన్‌చెరు

నూతనంగా ఏర్పాటువుతున్న కాలనీలలో సమస్యల పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకుంటున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్‌చెరు మండలం ముత్తంగి గ్రామ పరిధిలోని బేడ బుడగ జంగం కాలనీలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులతో కలిసి సోమవారం ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు తమ సంప్రదాయ పద్దతిలో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత కొద్ది రోజుల క్రితం కాలనీవాసులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకురావడంతో కాలనీలో పర్యటిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కాలనీలో ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. ప్రధానంగా అంతర్గత మురుగునీటి కాలువలు, విద్యుత్ స్తంబాలు, ఇంటి నెంబర్లు, పట్టాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటికే కాలనీలో స్తంభాల ఏర్పాటు ప్రక్రియ ప్రారంభించామని, మురుగు నీటి కాలువలకు సంబంధించి ప్రతిపాదనలు తయారు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. రెవిన్యూ శాఖ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి పట్టాలు అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం కాలనీకి జై భీమ్ నగర్ కాలనీగా నామకరణం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉపేందర్, వైస్ ఎంపీపీ స్వప్న శ్రీనివాస్, ఆత్మ కమిటీ చైర్మన్ కుమార్‌గౌడ్, గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు సురేష్, పంచాయతీరాజ్ డి ఈ సురేష్, బి ఆర్ఎస్ నాయకులు మెరాజ్ ఖాన్, సందీప్, యాదయ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు రామకృష్ణ, రవి, కాలనీవాసులు పాల్గొన్నారు.

## నేడు గౌతపుర్ గ్రామంలో కంటి వెలుగు

నవతెలంగాణ-వట్‌పల్లి

రెండో విడతలో భాగంగా గౌతాపూర్‌లో కంటివెలుగు కార్యక్రమంనేడు (మంగళవారం) ప్రారంభమవుతుందని వట్పల్లి మండల పరిషత్ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. రెండ్రోజులపాటు ప్రభుత్వ పాఠశాలలో కొనసాగనున్న ఈ శిబిరాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. 18ఏండ్లు నిండిన ప్రతీ ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## జిల్లాలో 8 శనగల కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

నవతెలంగాణ-సంగారెడ్డి



జిల్లాలో శనగల కొనుగోలుకు సంబంధిత అధికారులు ప్రణాళికతో అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని అదనపు కలెక్టర్ వీరారెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని ఆయన చాంబర్లో వ్యవసాయ, మార్క్ఫెడ్, మార్కెటింగ్, సహకార,తదితర శాఖల అధికారులతో శనగల కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లపై సమీక్షించారు. జిల్లాలో 18,668 ఎకరాలలో శనగ పంట సాగైందని, సుమారు 13,067 మెట్రిక్ టన్నుల శనగల దిగుబడి వచ్చే అవకాశమున్నట్టు అంచనా ఉందన్నారు.ఆ మేరకు ఆయా అధికారులు తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాలో 8 శనగల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో నాగల్ గిద్ద, రాయికోడ్, జహీరాబాద్, గుమ్మడిదల, సదాశి వపేట, ఝరాసంఘం, ఎడాకులపల్లి, బొక్కస్‌గావ్ వ్యవసా య మార్కెట్ కమిటీలలో ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. శనగలు క్వింటాలుకు ప్రభుత్వం రూ.5335 మద్దతు ధర ప్రకటించిందన్నారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన టారాపలిన్లు, డిజిటల్ కాంటాలు,అవసరమైన కొత్త గన్ని బ్యాగులు అందుబాటులో ఉంచాలని మార్కెటింగ్ అధికారికి సూచించారు. అదేవిధంగా ట్రాన్స్ పోర్ట్ రవాణా ఏర్పాట్లు చేయాలని, గోడౌన్లను గుర్తించాలని మార్క్‌ఫెడ్ అధికారికి సూచించారు. అవసరమైతే అదనపు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉండా లని సూచించారు. రైతులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న శనగలను తమ వ్యవసాయ విస్తరణ అధికారిచే ధృవీక రించుకుని తీసుకు వచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులకు సూచించారు.కొనుగోలుఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి కొనుగోళ్లు విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మార్క్ఫెడ్ అధికారి శ్రీదేవి, వ్యవసాయ శాఖ జేడి నరసింహారావు, జిల్లా సహకార అధికారి తుమ్మ ప్రసాద్, మార్కెటింగ్ అధికారి మల్లిఖార్జున్, డీసీఎంఎస్ బిజినెస్ మేనేజర్ అంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి వరకు మెట్రో రైలు పొడగించాలి

నవతెలంగాణ-సంగారెడ్డి



మియాపూర్ నుంచి సంగారెడ్డి వరకు మెట్రో రైలును పొడగించాలని, రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌కు 2023-24 సంవత్సరానికి సంబంధించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న బడ్జెట్‌లో తగినన్ని నిధులు కేటాయించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు డిమాండ్ చేశారు. అదనపు కలెక్టర్ రాజర్షి షా కు పార్టీ బృందంతో కలిసి సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ.. హైదరాబాద్‌కు సంగారెడ్డి జిల్లా కేంద్రం కూతవేటు దూరంలో ఉన్నప్పటికీ నేటికి రైల్వేలైన్ లేక వెనుకబడే ఉన్నదన్నారు. పటానెరుతో పాటు బొల్లారం, పాశమైలారం, ఖాజీపల్లి, బొంతపల్లి, సంగారెడ్డి, సదాశివపేట, జహీరాబాద్లో పెద్ద ఎత్తున వందల సంఖ్యలో పరిశ్రమలు, లక్షలాది మంది కార్మికులు ఉన్నారన్నారు. రాష్ట్ర రాజధాని ఆనుకుని ఉండటంతో సాఫ్ట్వేరు ఉద్యోగులు, వ్యాపారస్తులు, చదువుల నిమిత్తం విద్యార్థులు, వివిధ వర్గాల ప్రజలు నిత్యం వేల సంఖ్యలో ఇక్కడి ఉంచి ప్రయాణాలు జరుపుతున్నారన్నారు. ఈ తరుణంలో మియా పూర్ నుంచి సంగారెడ్డికి మెట్రో రైలును పొడగించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యపై గతంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పటాన్చెరు నుండి సంగారెడ్డి వరకు పాదయాత్ర నిర్వహించినట్టు గుర్తు చేశారు. ఆసియా ఖండంలోనే అతి పెద్ద పారిశ్రామికవాడ పటాన్చెరువుతో పాటు ఇస్నాపూర్, పాశమైలారంలో పరిశ్రమలు వేగంగా విస్తరిస్తున్నాయన్నారు. బిహెచ్ ఈఎల్, బిడిఎల్, ఒడిఎఫ్ లాంటి ప్రభుత్వ రంగ పాటు అనేక భారీ మధ్యతరహా పరిశ్రమలు వెలిశాయన్నారు. ప్రతిష్టాత్మకమైన ఐఐటి సంగారెడ్డిలో ఉందన్నారు. ఈ ప్రాంతం అభివృద్ధి కావాలంటే రవాణ సౌకర్యాలే కీలకమన్నారు. సంగారెడ్డి జిల్లా కేంద్రానికి రైల్వేలేకుండా ఏ విధంగా అభివృద్ధి అవుతుందని ప్రశ్నించారు. సంగారెడ్డి వరకు మెట్రో విస్తరణ కోసం బడ్జెట్లో నిధులు వెంటనే కేటా యించి పనులు ప్రారంభించాలన్నారు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమెల మానిక్, నాయకులు అశోక్, శ్రీధర్, చంద్రయ్య, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## బీరప్ప మందిరాన్ని అభివృద్ధి చేస్తాం



నవతెలంగాణ-ఝరాసంగం

బీరప్ప మందిరాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని జహీరాబాద్ శాసనసభ్యులు మాణిక్‌రావు అన్నారు. గతవారం రోజులుగా ఝరాసంగం మండల పరిధిలోని ఎల్గోయి గ్రామంలో గల బీరప్ప జాతర మహోత్సవ కార్యక్రమాలు జరుగుతున్నాయి. అందులో భాగంగా సోమవారం బీరప్ప కళ్యాణోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పది లక్షల రూపాయలతో మందిర ఆవరణలో బోరుబావితో పాటు గ్రామం నుంచి మందిరం వరకు సీసీరోడ్డు నిర్మాణాన్ని చేపడతామన్నారు. అంతేకాకుండా యాదవ కురుమ సంఘం అందరూ ఐకమత్యంగా ఉండాలన్నారు. సీడీసీ చైర్మెన్ ఉమాకాంత్ పాటిల్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హనుమంతరావు పాటిల్, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు బొగ్గుల జగదీశ్వర్, నాయకులు ఏజాస్ బాబా, ఫ్యాక్స్ చైర్మన్ గౌసోదిన్, గ్రామ సర్పంచ్ ఓం ప్రకాష్ పాటిల్, ఎంపీటీసీ సంగీతా-గుండప్ప, కురుమ సంఘం కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టీంకు బహుమతిని అందజేసిన మాజీ ఉపముఖ్యమంత్రి



**నవతెలంగాణ-రేగోడు**

మండల కేంద్రమైన రేగోడులో 15 రోజుల నుంచి నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ సోమవారం ఫైనల్‌కు చేరుకుంది. ఫైనల్‌లో రేగోడుకు చెందిన రెండు టీములు తలపడగా రేగోడుకు చెందిన శంకర్ దాదా ఎంబీబీఎస్ టీం క్రికెట్లో గెలుపొందింది. ఈ టోర్నమెంట్ ఫైనల్‌కు మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్య అతిథిగా హాజరై గెలుపొందిన శంకర్ దాదా ఎంబీబీఎస్ టీంకు రూ.22,220 నగదు బహుమతితో పాటు ప్రైజును టీం కెప్టెన్ శంకర్ గౌడ్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు మున్నూరు కిషన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దిగంబరావ్, కో ఆప్షన్ సభ్యులు చోటు బాయ్, కొండాపురం మాజీ సర్పంచ్ గంజి సంగమేశ్వర పటేల్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, లయన్స్ క్లబ్ రేగోడు మండల చైర్మన్ వెంకట్ రెడ్డి, ప్రాథమిక పాఠశాల చైర్మన్ బస్వరాజ్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయకులు చెన్నయ్య గారి విజయ ప్రకాష్, గున్న సంగమేశ్వర్, క్రికెట్ అభిమానులు పాల్గొన్నారు.

## మహాత్ముడి సేవలు మరువలేనివి

**పేటలో ఘనంగా మహాత్మాగాంధీ వర్ధంతి**



**నవతెలంగాణ-పెద్దశంకరంపేట**

ప్రతిఒక్కరూ మహాత్మాగాంధీ చూపిన బాటలో నడవాలని, మహాత్ముడి సేవలు మరువలేనివని మండల, పట్టణ ఆర్యవైశ్య సంఘం, మండల ఆర్యవైశ్య సంఘం యూత్ అధ్యక్షులు బొడ్ల ప్రకాశం, దాదిగారి గంగాధర్, కందుకూరి రవిందర్లు అన్నారు. సోమవారం మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిటిష్ వాళ్లకు ఎదురొడ్డి పోరాడిన ఘనచరిత్ర గాంధీకి ఉందన్నారు. ఉప్పు సత్యాగ్రహం వంటి ఉద్యమాలతో దేశ ప్రజలను చైతన్యవంతం చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు రవీందర్, అనిల్, మల్లేశం, శేఖర్, భాను, సిద్ధు, తదితరులున్నారు.

## వైన్ దుకాణాలను తనిఖీ చేసిన ఎక్సైజ్ ఎస్ఐ



**నవతెలంగాణ-నిజాంపేట**

మండల కేంద్రంలోని రేణుక వైన్స్, లాస్య వైన్స్‌లను, రామాయంపేట ఎక్సైజ్ ఎస్సై విజయ్ సిద్ధార్థ ఆధ్వర్యంలో సోమవారం తనిఖీలు నిర్వహించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ ఎస్సై విజయ్ సిద్ధార్థ మాట్లాడుతూ వైన్స్‌లలో ఎలాంటి కల్తీ మద్యం అమ్మ రాదని, ఎవరైనా కల్తీ మద్యం అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది దుర్గారెడ్డి, కనకరాజు, యాదగిరి, శ్రీకాంత్, రాకేష్ పాల్గొన్నారు

## రెండు బైకులు ఢీ, ఐదుగురికి గాయాలు



**నవతెలంగాణ-నిజాంపేట**

మండల కేంద్రంలోని ఉర్దూ మదర్సా హాస్టల్ వద్ద రెండు బైకులు ఢీకొని ఐదుగురికి గాయాలైనట్లు నిజాంపేట పోలీసులు తెలిపారు. మెరుగైన వైద్యం కోసం వారిని 108 అంబులెన్స్‌లో రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు

## పద్మశాలిక్యాలెండర్ ఆవిష్కరణ



**నవతెలంగాణ-నిజాంపేట**

మండల కేంద్రంలోని పద్మశాలి సంఘం అధ్యక్షుడు చలిమేటి నాగరాజు ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో పద్మశాలి సంఘం కోసం ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డికి మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో సామల మహేష్, చల్ మేటి ప్రకాష్, ప్రసాద్ , భాను ప్రసాద్, నరేష్ ,సురేష్ పాల్గొన్నారు

## రైతులకు వ్యవసాయ అధికారి అవగాహన



**నవతెలంగాణ - నిజాంపేట**

మండల పరిధిలోని నందిగామ గ్రామంలోని పలు రైతుల పంట పొలాలను మండల వ్యవసాయ అధికారి సతీష్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ యాసంగి సీజన్‌లో ముందస్తుగా అనగా డిసెంబర్ మాసంలో వరి నాట్లు వేసుకున్న పంటకు మోగి పురుగు ఎక్కువ ఆశించి నష్టపరుచడం గమనించామన్నారు. అదేవిధంగా మోగి పురుగుతో పాటు అక్కడక్కడ రెల్ల రాల్చు పురుగు ఉద్రితిని కూడా గమనించామన్నారు. దీని వలన రైతులు అందరు తగిన మెలకువలు పాటిస్తు చీడపీడల యాజమాన్య పద్ధతులు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఇవో కావేరి , రైతు బిజ్జ దేవయ్య, బిజ్జ దాస్ , బాబా , తధితర రైతులు పాలుగొన్నారు.

## నూతన తహశీల్దార్‌గా ముషాద్దిక్



**నవాతెలంగాణ-చిలిపిచేడ్**

చిలిపిచేడ్ మండల తహసీల్దార్‌గా ముషాద్దిక్ సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఆయన హైదరాబాద్ చీఫ్ కమిషనర్ ఆఫ్ లాండ్ అడ్మినిస్ట్రేషన్ సీసీఎల్ఎలో విధులను నిర్వహించారు. ప్రస్తుతం బదిలీపై చిలిపిచేడ్ మండల రెవెన్యూ తహశీల్దార్ గా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిలిపిచేడ్ రెవెన్యూ సమస్యలను సిబ్బందితో కలసి పరిష్కారం చేస్తామన్నారు. మండల ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ తారా బాయి తదితరులు పాల్గొన్నారు.

## కళ్లు బాగుంటేనే లక్ష్యాన్ని సాధిస్తాం



**నవతెలంగాణ-చేగుంట**

కళ్లు బాగుంటేనే ప్రపంచమంతా చూడగలుగుతామని ఏ లక్ష్యాన్నైనా సాధిస్తామని మెదక్ జిల్లా బీఆర్ఎస్ నాయకులు రంగయ్య గారి రాజిరెడ్డి పేర్కొన్నారు. చేగుంట మండలం బి కొండాపూర్ గ్రామంలో రెండో విడత కంటి వెలుగు స్థానిక సర్పంచ్ దోశల బాల నర్స్‌తో కలిసి సోమవారం ప్రారంభించారు. అనంతరం పరికరాలను, కళ్ళ అద్దాల బాక్సులను, పరిశీలించి డాక్టర్లతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గూటం నవీన్, డాక్టర్లు, ఆశ వర్కర్లు, ఏఎన్ఎమ్స్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్నకు అగ్నిగుండాలు, బోనాలు సమర్పణ



**నవతెలంగాణ-వెల్దుర్తి**

మండల కేంద్రంలోని చేరిలా గ్రామ పరిసరాల్లో కురుమ కులస్తులు అత్యంత ప్రతిష్టాత్మకంగా నెలకొల్పిన మల్లన్న దేవాలయం ప్రాంగణంలో సోమవారం అత్యంత భక్తిశ్రద్ధలతో అగ్నిగుండాలు బోనాలు శివసత్తులు డోలు చప్పుళ్లతో ఊరేగింపు చేసి మల్లన్నకు సమర్పించారు. ప్రతి ఏటా నిర్వహించే మల్లన్న జాతర ఉత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గత మూడు రోజుల నుంచి మల్లన్న దేవుని ఊరేగింపు అనంతరం బోనాలు సమర్పించడం జరిగిందని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. మల్లన్న ఒగ్గు కథ అందరిని ఆకట్టుకుంది. భక్తిశ్రద్ధలతో మహిళలు, పురుషులు చిన్న, పెద్ద తేడా లేకుండా అందరూ ఒడిబియ్యాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో కురుమ కులస్తులు పాల్గొన్నారు.

# డ్వాక్రా మహిళలు రుణాలు తీసుకోవడం లేదు

**ఏపీఎం సంగమేశ్వర్ ఆవేదన**

**నవతెలంగాణ-కౌడిపల్లి**

డ్వాక్రా మహిళలు రుణాలు తీసుకోవడం లేదని ఏపీఎం సంగమేశ్వర్ ఆవేదన వ్యక్తం చేశారు. ముట్రాజ్ పల్లి బుజరంపేట్ దాదాపు రెండు కోట్ల వరకు డ్వాక్రా రుణాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు. సోమవారం ఎంపీపీ సమావేశ మందిరంలో ఎంపీపీ రాజు నాయక్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు పథకాన్ని ప్రవేశపెట్టడం ప్రజలు చేసుకున్న గొప్ప వరంగా భావించాలన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టారన్నారు. ప్రతి సమస్యపై అధికారులు స్పందించి సమస్యలు తీర్చే విధంగా పనిచేయాలన్నారు. నర్సాపూర్ నియోజకవర్గంలో రూ.82 కోట్లు రోడ్ల నిర్మాణాలకు మంజూరయ్యాయన్నారు. మరో నాలుగు కోట్ల రూపాయలు కూడా మంజూరు కానున్నాయన్నారు. 138 కోట్లతో ఎస్టీ తండాల అభివృద్ధి జరగనుందన్నారు. పలు గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనుల కోసం నిధులు మంజూరు కాగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా సర్పంచులు బాధ్యతగా తీసుకొని సీసీ రోడ్ల నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. కూకట్పల్లి, బజరంపేట్, దేవులపల్లి తోపాటు పలు పాఠశాలల్లో మన ఊరు మనబడి కార్యక్రమం కింద పనులు వేగవంతం చేయాలన్నారు. ఇటీవల బదిలీపై వచ్చిన ఎంపీడీవో శ్రీనివాస్ ఎమ్మెల్యే మదన్ రెడ్డికి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కవిత అమర్ సింగ్, తహసీల్దార్ కమలాద్రి, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రతాపరెడ్డి, జిల్లా కోఆప్షన్ మెంబర్ మన్సూర్, ఎంపీటీసీలఫోరం మండల అధ్యక్షులు గుంజరి ప్రవీణ్ కుమార్, మండల కో ఆప్షన్ సభ్యులు హైమద్, ఎంఈఓ బుచ్చా నాయక్, వివిధ గ్రామాలకు చెందిన ఎంపీటీసీలు సర్పంచులు అధికారులు పాల్గొన్నారు



## అంధత్వ నివారణ కోసమే కంటి వెలుగు

- సంక్షేమ పథకాలతో దూసుకెళ్తున్న తెలంగాణ
- జెడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్

**నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)**

రాష్ట్రంలో ఎవరు కూడా కంటి సమస్యలతో బాధపడకూడదనే లక్ష్యంతో ఉచితంగా పరీక్షలు చేసి సమస్యలు పరిష్కరించేందుకే కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టినట్టు జడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్ పేర్కొన్నారు. కంటి వెలుగు రెండో విడత కార్యక్రమంలో బాగంగా మండలంలోని పాలాట గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చి ఆదుకుంటున్నట్టు తెలిపారు. కంటి సమస్యలతో బాధపడుతూ వైద్యం చేయించుకునేందుకు ఆర్థికంగా లేని పేద ప్రజల కోసం గ్రామాలలో ఉచిత కంటి వెలుగు కార్యక్రమంతో వారికి కంటి సమస్యలను తీరుస్తున్నట్టు తెలిపారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చి ఆదుకుంటున్నట్టు, ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలతో రాష్ట్ర అన్ని రంగాల్లో దూసుకెలుతున్నట్టు తెలిపారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పురం నవనీత రవిముదిరాజ్, ఎంపీడీవో అరుంధతి, ఎంపీవో లక్ష్మి నర్సింలు, సర్పంచ్ పల్లపు స్వరూప, ఉపసర్పంచ్ యాదగిరి, నాయకులు పల్లపు రమేశ్, సత్యనారాయణగౌడ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



**నవతెలంగాణ-చేగుంట**

చేగుంట పట్టణ కేంద్రంలో ఇటీవల అనారోగ్యానికి గురైన మురాడి నాగభూషణంకు మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి సహకారంతో మండల ఎంపీపీ మాసుల శ్రీనివాస్ రూ.21 వేల చెక్కును సోమవారం ఆయన నివాసంలో నేరుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మేకల నరసింహులు, స్వామి, కృష్ణ, నరేష్, మహేష్, పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

**ఎమ్మెల్యే మదన్ రెడ్డి**



**నవతెలంగాణ-నర్సాపూర్**

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి అన్నారు. సోమవారం నర్సాపూర్ పట్టణంలోని 15వ వార్డులో ఎమ్మెల్యే మదన్ రెడ్డి కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందత్వాన్ని నివారించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని తీసుకువచ్చిందన్నారు. కంటి వెలుగులో భాగంగా ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్, మున్సిపల్ వైస్ చైర్మన్ నహీముద్దీన్, నాయకులు అశోక్ గౌడ్, శివకుమార్, పంబల బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు

## ఆరోగ్య ఉప కేంద్రానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే





**నవతెలంగాణ-నిజాంపేట**

మండల కేంద్రంలో సోమవారం మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి ఆరోగ్య ఉప కేంద్రానికి శంకుస్థాపన చేశారు. అనంతరం కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారని మండల కేంద్రంలో ఆరోగ్య ఉప కేంద్రానికి శంకుస్థాపన చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు 16 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రెండో దశ కంటి వెలుగు ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. కంటి వెలుగు పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు . నిజాంపేట మండలానికి కాళేశ్వరం కాలువలు పని పూర్తికావస్తున్నాయని త్వరలోనే చెరువులు కుంటలు నింపుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు, సర్పంచుల పోరం అధ్యక్షుడు అమర సేనా రెడ్డి, నిజాంపేట సర్పంచ్ అనూష లక్ష్మీనరసింలు, ఎంపీటీసీ లాహరి కృష్ణారెడ్డి, ఉప సర్పంచ్ బాబు, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, చల్మెడ ఎంపీటీసీ బాల్రెడ్డి, గ్రామ టీఆర్ఎస్ అధ్యక్షుడు నాగరాజు, టీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు మావురం రాజు, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## యాసంగిలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి



**నవతెలంగాణ-చేగుంట**

యాసంగి వరి సీజన్ పంటలో కాండం తొలచు పురుగు, (మోగి పురుగు) ఉధృతి గమనించి, పురుగుల నివారణకు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలని, మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్ అన్నారు. చేగుంట మండలంలోని కర్నల్‌పల్లి గ్రామంలో వరి పొలాలను మండల వ్యవసాయ అధికారి హరి ప్రసాద్ సోమవారం సందర్శించారు. అనంతరం వరి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ యాసంగి సీజన్ లో వరి పంటలో కాండం తొలుచు పురుగు (మొగి పురుగు) ఉధృతి గమనించారు. ఈ పురుగుల నివారణకు చర్యలు తీసుకోవాలని రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి, అశోక్ రెడ్డి రైతులు శ్రీనివాస్ రెడ్డి, కొమురయ్య, నాగమల్లు , భీమ్ రెడ్డి, సాయి రెడ్డి,సంజీవ రెడ్డి, నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేశానికే ఆదర్శం కంటి వెలుగు



**నవతెలంగాణ-వెల్దుర్తి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలిచిందని జెడ్పీటీసీ రమేష్ గౌడ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని బస్వాపూర్ గ్రామంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని స్థానిక సర్పంచి సర్పంచ్ మల్లేశం గౌడ్ ఎంపీటీసీ మోహన్ రెడ్డిలతో కలిసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ రమేష్ గౌడ్ మాట్లాడారు.అవయవాల అన్నిటికన్నా కన్ను ప్రధానమైనదని దాన్ని సురక్షితంగా ఉంచుకునేందుకు ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. అందరూ భాగస్వాములై కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ డాక్టర్ శిరీష మౌనిక ప్రదీప్ తో పాటు ప్రజాప్రతినిధులు అధికారులు ఉన్నారు

## ముదిరాజ్ సంఘం నాయకులకు సన్మానం



**నవతెలంగాణ-చేగుంట**

చేగుంట ముదిరాజ్ సంఘానికి నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు తలారి లింగం, ఉపాధ్యక్షులు దుంపల(డిష్) రాజు, కోశాధికారి శ్రీనివాస్‌లను సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు మంచికట్ల శ్రీనివాస్ సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో శాలువాతో సన్మానం చేసి వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గొట్టాల నరేష్, సోమసత్యం, వెంకటేష్, లింగం తదితరులు పాల్గొన్నారు.

## ఉపసర్పంచ్ పుట్టినరోజున వికలాంగుడుకి వీల్ చైర్ బహుకరణ



**నవతెలంగాణ-చిలిపిచేడ్**

మండల పరిధిలోని గంగారం గ్రామ ఉప సర్పంచ్ సుధీర్ రెడ్డి సోమవారం తన జన్మదినం సందర్భంగా అదే గ్రామానికి చెందిన సిరిపురం శివరాజ్ కొడుకు సిరిపురం ప్రమోద్(10) వికలాంగుడికి వీల్ చైర్‌ను బహుకరించారు. తన పుట్టినరోజు సందర్భంగా పుట్టుకతో వికలాంగులుడైన ప్రమోద్‌కు సహాయం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రతి సంవత్సరం పుట్టినరోజు కానుకగా విద్యార్థులకు అండగా నిలుస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్య చేధనలో మహిళా సంఘ సభ్యుల పాత్ర కీలకం

- జిల్లా అధనపు పరిపాలనాధికారి ముజామిల్ ఖాన్ స్పష్టీకరణ
- నిర్దేశించిన 'కంటి వెలుగు' విజయవంతానికి అధికారులు కృషి చేయాలి

**నవతెలంగాణ-బెజ్జంకి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 2వ విడత 'కంటి వెలుగు'కార్యక్రమంలో నిర్దేశించిన లక్ష్యచేధనలో మహిళాసంఘ సభ్యుల పాత్ర కీలకమైందని జిల్లా అదనపు పరిపాలనాధికారి ముజామిల్ ఖాన్ స్పష్టం చేశారు. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక బాలికల ప్రభుత్వోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన' కంటి వెలుగు' కార్యక్రమాన్ని జిల్లా అదనపు పరిపాలనాధికారి ముజామిల్ ఖాన్ సందర్శించి పరిశీలించారు. కంటి వెలుగు పరీక్షలకు హజరయ్యే ప్రజలకు సిబ్బంది అందిస్తున్న సేవలు, పరీక్షల తీరును పరిశీలించి తలెత్తుతున్న సమస్యల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కంటి వెలుగు పరీక్షల్లో ప్రజలకు తలెత్తున్న కంటి సమస్యలను గుర్తించి వారందరికి పూర్తి స్థాయిలో సేవలందించేలా కృషి చేయాలని సిబ్బందికి సూచించారు. ప్రభుత్వం ప్రజల కంటి చూపు సమస్యలకు అద్భుతమైన కంటి అద్దాలను అందుబాటులోకి తీసుకువచ్చిందని ప్రతి ఒక్కరి కంటి సమస్యలకు పరిష్కారం చూపేలా ఆరోగ్య సిబ్బందితో పాటు ఎంపీడీఓ, ఐకేపీ,గ్రామ పంచాయతీ సిబ్బంది కృషి చేయాలని ముజామిల్ ఖాన్ తెలిపారు.అంతకుముందు గుండారం గ్రామంలో చేపట్టిన మన ఊరు-మన బడి నిర్మాణ పనులను పరిశీలించారు. ఎంపీపీ నిర్మల, ఆయా గ్రామాల సర్పంచులు ద్యావనపల్లి మంజుల, శెట్టి లావణ్య మండలాద్యక్షుడు మహిపాల్ రెడ్డి, ఎంపీడీఓ రాము, ఎంఈఓ పావని, వైద్యాధికారి వినోద్ బాబ్జీ, ఏపీఎం నర్సయ్య, ఎంపీఓ విష్ణు వర్ధన్, ఉప సర్పంచ్ బండి వేణు యాదవ్, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## చెరువులో పడి వ్యక్తి మృతి



**నవతెలంగాణ-నంగునూరు**

ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం రాజగోపాల్ పేటలో చోటు చేసుకుంది. ఎస్ఐ మహిపాల్ రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన తాళ్లపల్లి చంద్రయ్యగౌడ్ (44) ఆదివారం రాత్రి ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. అతని గురించి వెతకగా సోమవారం ఉదయం గ్రామంలోని పెద్ద చెరువులో చేపల వలకు చిక్కి మరణించినట్లుగా గుర్తించారు. కుమారుడు అజయ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు. మృతుడి కుటుంబానికి గౌడ సంఘం ఆధ్వర్యంలో రూ. 5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఇంటికి పెద్ద దిక్కును కోల్పోయిన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గౌడ సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు.

## అప్పుల బాధ తాళలేక రైతు ఆత్మహత్య



**నవతెలంగాణ-అక్కన్నపేట**

అక్కన్నపేట మండలం గుప్పడి గ్రామంలో గీకుడు రాజు (34) సోమవారం ఉదయం తన వ్యవసాయ పొలం వద్ద ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. విషయాన్ని తెలుసుకున్న అక్కన్నపేట ఎస్ఐ తాండ్ర వివేక్ అక్కడికి చేరుకొని ఆత్మహత్యకు గల వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజు వ్యవసాయానికి చేసిన అప్పులు, అలాగే ఇల్లు కట్టడం కోసం చేసిన అప్పులు దాదాపుగా పది లక్షలు అయ్యాయన్నారు. అప్పులకు మిత్తి కట్టలేక చాలా రోజుల నుంచి మదన పడుతూ ఆదివారం రాత్రి భార్య నిర్మలతో అప్పుల గురించి చెబుతూ ఆవేదన వ్యక్తం చేశారన్నారు. సోమవారం తెల్లవారుజామున బావి వద్దకు కరెంటు పెట్టడానికి వెళుతున్నానని చెప్పి వెళ్లి చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్ఐ తెలియజేశారు. మృతుడి భార్య నిర్మల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## మేకల కనకయ్యను కలసిన ముదిరాజ్ నాయకులు



**నవతెలంగాణ-మర్కుక్**

బీఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ మర్కుక్ మండల అధ్యక్షులు సేవా రత్న అవార్డు గ్రహీత మేకల కనకయ్య ముదిరాజ్‌ను మర్కుక్ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కుంట సత్యం ముదిరాజ్ మర్యాద పూర్వకంగా కలసి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా మర్కుక్ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కుంట సత్యం ముదిరాజ్ మాట్లాడుతూ మేకల కనకయ్య ముదిరాజ్ నిరుపేదలకు అండగా ఉంటూ ముదిరాజ్ సంఘం బలోపేతానికి విశేషంగా కృషి చేస్తూ నిత్యం ప్రజల బాగోగుల కోసం పని చేస్తూ ఆపద ఉన్నవారికి అసరానందివ్వటం జరుగుతుందన్నారు. నిరుపేదల ఆడబిడ్డ పెళ్లికి ఒక మేనమామ లాగా పుస్తే మట్టెలు అందజేస్తూ, క్లిష్ట సమయంలో ఎంతోమందిని ఆదుకున్న మేకల కనకయ్య ముదిరాజ్ సేవలను గుర్తించి సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ఇటీవల హైదరాబాద్‌లో సేవ రత్న అవార్డు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రవల్లి గ్రామ యూత్ అధ్యక్షులు సిహెచ్ స్వామి, గజ్వేల్ నియోజకవర్గం ముదిరాజ్ యూత్ అధ్యక్షులు రిప్పల స్వామి, నాయకులు ఆంజనేయులు, శ్రీనివాస్, కొంతం ప్రభాకర్ తదితరులున్నారు.

## కాంట్రాక్ట్ ప్రతిపాదిక ఉద్యోగాలకు నేడు ఇంటర్వ్యూలు

**నవతెలంగాణ-సిద్దిపేట :** జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మంగళవారం స్థానిక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో వివిధ పోస్టులకు కాంట్రాక్టుపాదికన నియామకాలు జరుపుతున్నామని ఆస్పత్రి సూపరిండెంట్ కిషోర్ తెలిపారు. 31వ తేది ఉదయం 11 గంటలకు ఆసుపత్రిలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఇంటర్వ్యూలు ఉంటాయని తెలిపారు. పీడియాట్రిషన్‌లో మూడు ఖాళీలు ఉన్నాయని ఎండి పీడియాట్రిక్స్ అర్హులని, గైనకాలజిస్టులో 2 ఖాళీలు ఉన్నాయని ఎండి గైనకాలజిస్ట్ అర్హులని, స్టాఫ్ నర్స్ 6 ఖాళీలు జిఎన్ఎమ్ / బిఎస్సి నర్సింగ్ అర్హులు, సపోర్టింగ్ స్టాఫ్/ఆయా 1 ఖాళీ ఏడవ తరగతి లేదా పదో తరగతి పాస్ అయిన వారు, సెక్యూరిటీ గార్డ్స్ 3 ఖాళీలు ఉన్నాయని పదో తరగతి ఉత్తీర్ణులైన వారు అర్హులని తెలిపారు.

## ట్రాయ్ నిర్ణయాలు వెనక్కి తీసుకోవాలి

**కేబుల్ వ్యవస్థను కాపాడాలని ఆపరేటర్ల ఆవేదన**



**నవతెలంగాణ-సిద్దిపేట**

ట్రాయ్ తీసుకుంటున్న అసంబద్ధ నిర్ణయాలకు కేబుల్ వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం అయ్యే పరిస్థితి ఎదురవుతుందని సిద్దిపేట పట్టణ కేబుల్ ఆపరేటర్ల అసోసియేషన్ అధ్యక్షుడు దూడం వాసు, ప్రధాన కార్యదర్శి సంతోష్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ట్రాయ్ నిర్ణయాలకు వ్యతిరేకంగా హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద తెలుగు రాష్ట్రాల కేబుల్ ఆపరేటర్ల కమిటీ తలపెట్టిన మహాధర్నాకు సిద్దిపేట కేబుల్ ఆపరేటర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆపరేటర్లు తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పే ఛానల్ ధరలు పెంచడం వల్ల ఎంఎస్ఓ, కేబుల్ ఆపరేటర్లు, వినియోగదారులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే ట్రాయ్ నిర్ణయాలను వెనక్కి తీసుకుని, కేబుల్ వ్యవస్థను కాపాడాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. పెంచిన ధరలతో వినియోగదారులు తమ నుంచి దూరం అయ్యే పరిస్థితి నెలకొందన్నారు. దీంతో వినియోగదారులు సైతం ఇతర ప్రత్యామ్నాయాల వైపు మళ్లే అవకాశం ఉందన్నారు. ఎఫ్‌టీటీహెచ్ విధానం ద్వారా ఇప్పటికే లక్షల్లో పెట్టుబడి పెట్టామని, ఇలాంటి సమయంలో ధరలు పెంచడం సరి కాదన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు దుర్గారెడ్డి, అయిత బాల్ రాజేశం, భాస్కర్ రెడ్డి, బాలరాజు, శ్రీకాంత్, రఘు, యాదగిరి, లక్ష్మణ్, చరణ్, బాలు, తిరుపతి, సీతరమేష్, కిషన్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీటీసీకి సోషల్ సర్వీసెస్ అవార్డు



**నవతెలంగాణ-నంగునూరు**

సామాజిక విషయాలపై అవగాహన కల్పిస్తూ ప్రజలను చైతన్య వంతుగా చేస్తున్న సిద్దన్నపేట ఎంపీటీసీ బెదురు తిరుపతికి సోషల్ సర్వీసెస్ అవార్డు వరించింది. వివేకానంద 160వ జయంతి పురస్కరించుకొని ఆదివారం రాత్రి హైద్రాబాద్ లోని బిర్లా సైన్స్ సెంటర్లో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ వేణుగోపాలచారి, సీని నటి రాగిని, న్యూమరాలజిస్ట్ దైవాజ్ఞాశర్మ చేతులమీదుగా అవార్డు, ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈసందర్భంగా బెదురు తిరుపతి మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న తనకు రెండవ సారి అవార్డు దక్కిందన్నారు. సీని నటుడు మహంతి, ఎక్సలెన్సీ బుక్అఫ్ వరల్డ్ రికార్డు సీఈఓ డాక్టర్ సుష్మితారెడ్డి, బిందు, భాస్కర్ చేతల మీదుగా అవార్డు అందుకోవడం సంతోషంగా ఉందన్నారు.

## అంబేద్కర్ భవన నిర్మాణ స్థలం కోసం మాదిగల దీక్ష



**నవతెలంగాణ-జగదేవపూర్**

అంబేద్కర్ భవనం కోసం మాదిగలు దీక్ష చేస్తున్న సంఘటన జగదేవపూర్ మండల పరిధిలోని చాట్లపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. స్థానిక మాదిగలు తెలిపిన వివరాల ప్రకారం చాట్లపల్లి గ్రామంలో మెయిన్ రోడ్డు పక్కన గతంలో కాంగ్రెస్ పార్టీ మాదిగలకు అంబేద్కర్ భవనం కోసం తమకు ఈ స్థలాన్ని కేటాయించారని తెలిపారు. అప్పటి నుంచి ఇక్కడ ఎలాంటి నిర్మాణం జరగలేదు. కొంత మంది ఆ స్థలాన్ని కబ్జాకు ప్రయత్నం చేస్తున్నారు. అందులో ఇప్పుడు అంబెద్కర్ భవన నిర్మాణం కోసం భూమి పూజ చేస్తే గ్రామంలోని కొంత మంది ఆ స్థలాన్ని అంబేద్కర్ భవనం కట్టడం కుదరదని అడ్డువస్తున్నారన్నారు. ఈ స్థలాన్ని అంబేద్కర్ భవనం కోసం తప్ప వేరే ఇతరులకు కేటాయించడం సరైంది కాదన్నారు. అంబేద్కర్ భవన నిర్మాణం కోసం స్థలాన్ని మంజూరు చేయాలని సోమవారం ఎంపీడీఓకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, కర్ణాకర్, ఎస్సి కులస్తులు పాల్గొన్నారు.

## తెలంగాణ మత్స్య కార్మిక సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**నవ తెలంగాణ-సిద్దిపేట**

తెలంగాణ మత్స్య కార్మిక సంఘం 2023 సంవత్సర క్యాలెండర్‌ను ఉమ్మడి వరంగల్ జిల్లా డైరెక్టర్ తేలు ఇస్తారి సోమవారం పట్టణంలోని చేపల మార్కెట్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్న సొసైటీ అకౌంట్‌లో రూ.10 లక్షలను జమ చేయాలని, జిల్లాలో ఉన్న చెరువు,కుంటలలో కంపను తీసే విధంగా ఆదేశాలిచ్చి మత్సకారులను ఆదుకోవాలని, 50 సంవత్సరాలు నిండిన ప్రతి మత్స్యకారునికి పింఛన్, ఎన్సీడీసీ రుణాల ద్వారా టు వీలర్ , ఫోర్ వీలర్, త్రీ వీలర్ వాహనాలు ఇప్పించాలని, ప్రమాదంలో మరణించిన, సాధారణ మరణం చెందిన రూ.10 లక్షలు ఇవ్వాలని, వారసత్వ సభ్యత్వాలను పునరుద్ధరించాలని ప్రభుత్వ అన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షుడు పెంటం సాయిలు, పెంటం పోచయ్య దేవరాజ్, సురేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కరాటేలో గోల్డ్ మెడల్ సాధించిన దుద్దెడ విద్యార్థులు



**నవతెలంగాణ కొండపాక**

ఆత్మరక్షణలోఎంతో ప్రాచుర్యం పొందిన కరాటేలో కొండపాక మండలం దుద్దెడ గ్రామానికి చెందిన పలువురు విద్యార్థులు తమ ప్రతిభను చాటి బంగారు పతకాలను సాధించారు. హైదరాబాదులోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో జరిగిన ఏషియన్ ఓపెన్ ఇన్విటేషన్ మార్షల్ ఆర్ట్స్ చాంపియన్షిప్ పోటీలలో దుద్దెడ గ్రామానికి చెందిన కొమ్ము కల్పన పల్లె హాసిని లు కాటా విభాగంలో ప్రతిభను చాటి గోల్డ్ మెడలను అందుకోగా, అనంతుల హరిప్రసాద్ కొమ్ము రక్షణ స్పైరింగ్ విభాగంలో రజిత పథకాలను కైవసం చేసుకున్నారు. కరాటే బ్లాక్ బెల్ట్ ఫిఫ్త్ డాన్ తిరుపతి నర్సింలు విజేతలకు బహుమతులను అందజేశారు. ప్రతి ఒక్కరూ కరాటేను నేర్చుకోవాలని తద్వారా శారీరక మానసిక ధృడత్వాన్ని పొందాలని కోరారు.

## 'కల్యాణలక్ష్మి' నిరుపేదలకు వరం



**నవతెలంగాణ-దుబ్బాక రూరల్**

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు నిరుపేదలకు బాసటగా నిలుస్తున్నాయని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాన్ని ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావ్ అన్నారు. దుబ్బాక మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పద్మనాభునిపల్లి పల్లి గ్రామానికి చెందిన 7గురు మంది లబ్దిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు సోమవారం దుబ్బాక ఎంపీపీ, ఎంపీడీఓ, జడ్పీటిసి రవీందర్ రెడ్డి, తిమ్మాపూర్ ఎంపీటీసీ రామవరం మాధవి, పద్మనాభునిపల్లి సర్పంచ్ కండ్లకొయ్య పర్శరాములు లతో కలిసి లబ్దిదారులకు పంపిణీ చేశారు.

## మున్సిపల్‌లో బీఆర్ఎస్ బూత్ కమిటీ అధ్యక్షుల ఎన్నిక



**నవ తెలంగాణ-దుబ్బాక**

దుబ్బాక పురపాలిక పరిధిలోని ధర్మాజీపేట వార్డులో 28, 29, 30వ వార్డుల బూత్ కమిటీలకు సోమవారం నూతన అధ్యక్షులను ఎన్నుకున్నట్టు బీఆర్ఎస్ దుబ్బాక మున్సిపల్ అధ్యక్షుడు పల్లె వంశీకృష్ణ గౌడ్ తెలిపారు. 28 వ బూత్ అధ్యక్షుడిగా అనంతుల చంద్రం, సోషల్ మీడియా ఇన్చార్జ్ గా దివిటి రాజు,29 వ బూత్ అధ్యక్షుడిగా దివిటి సత్యనారాయణ, సోషల్ మీడియా ఇన్చార్జి దివిటి ప్రదీప్, 30 వ బూత్ అధ్యక్షుడిగా కాజీ పురం దుబ్బరాజం, సోషల్ మీడియా ఇన్చార్జి కాజీపురం మహేందర్, లోకని కనకరాజు, మహిళా ఇన్చార్జి గంట శాంతలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. కౌన్సిలర్లు దివిటి కనకయ్య, దుబ్బాక బాలకృష్ణ గౌడ్, బత్తుల స్వామి, ఏఎంసీ డైరెక్టర్ కోనేటి సుధాకర్, విష్ణువర్ధన్ రెడ్డి, వనం రమేష్, పెంటమ్మ, వెంకటస్వామి, చింతాకు స్వామి, చెన్నై నర్సింలు, మచ్చ పెంటయ్య పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ



**నవతెలంగాణ-బెజ్జంకి**

మండల పరిధిలోని దాచారం గ్రామానికి చెందిన గజ్జె లచ్చవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం పీఏసీఎస్ చైర్మన్ తన్నీరు శరత్ రావు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. లచ్చవ్వ చిత్రపటానికి శరత్ రావు పూలతో నివాళులర్పించారు. పీఏసీఎస్ వైస్ చైర్మన్ రమేష్, డైరెక్టర్ దీటీ బాలనర్స్, చెన్నారెడ్డి తదితరులు అయన వెంట ఉన్నారు.





## ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం కాళేశ్వరం ప్రాజెక్టు

- మల్లన్నసాగర్ ప్రాజెక్టును పరిశీలించిన నేషనల్ డిఫెన్స్ అధికారులు
- మల్లన్నసాగర్ అధికారులు ఈఈ, డీఈలు
- ఇంత పెద్ద ప్రాజెక్టును చూడడం ఇదే మొదటిసారి
- రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందించిన అధికారులు

**నవతెలంగాణ-తొగుట**

ఇంత పెద్ద ప్రాజెక్టును చూడడం ఇదే మొదటిసారి అని నేషనల్ డిఫెన్స్ అకాడమీ అధికారులు అభి ప్రాయం వ్యక్తం చేశారు. సోమవారం మండలం లో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో నిర్మిం చిన మల్లన్నసాగర్ ప్రాజెక్టును ఫ్యాకల్టీ ఇంచార్జ్ ప్రియాంక బర్త్ నేతృత్వంలో నేషనల్ డిఫెన్స్ అకా డమీ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా మల్లన్నసాగర్ ప్రాజెక్టు గురించి అధికారులు గడ అధికారి ముత్యం రెడ్డి, మల్లన్నసాగర్ ఈఈ వెంక టేశ్వర్లు,పంపు హౌజ్ డిఈ శ్రీనివాస్ లు వారికి వివరించారు.ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం కాళేశ్వరం ప్రాజెక్టు అని తెలిపారు.రాష్ట్రం లోని పాత ఆయకట్టును స్థిరీకరించడం కోసం ఈ ప్రాజెక్టును నిర్మాణం చేశారన్నారు.నూతనంగా లక్షలాది ఎకరాల ఆయకట్టుకు సాగులో తెచ్చేందు కు 2016 సంవత్సరంలో ప్రారంభం చేశారని తెలిపారు.సీఎం కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధతో కాళేశ్వరం ఎత్తి పోతల ప్రాజెక్టును ప్రారంభించి ఇప్పటి వరకు దాదాపు పూర్తిఅయిందని అన్నారు.ఆసక్తిగా విన్న ఎన్డీఏ అధికారులు మల్లన్న సాగర్ ను చూసి పంప్ హౌస్ అండర్ టర్నల్ లోకి బస్సు, ఇతర వాహనా ల ద్వారా వెళ్లారు.ఇంజనీరింగ్ టెక్నాలజీని చూసి ఇంత పెద్ద ప్రాజెక్టును చూడడం ఇదే మొదటిసారి అని హర్షం వ్యక్తం చేశారు.ఈ ప్రాజెక్టును నిర్మించిన రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రత్యేకంగా అభినందించారు.

## మెరుగైన విద్యుత్ అందించడమే లక్ష్యం

జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి



**నవతెలంగాణ-చేర్యాల**

రైతులకు మెరుగైన విద్యుత్ అందించడమే ప్రభుత్వ లక్ష్యమని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. సోమవారం చేర్యాల మండల పరిధిలోని కడవేరుగు గ్రామంలో 33/11 కెవి సబ్ స్టేషన్ కు శంకుస్థాపన చేశారు. అనంతరం రైతు వేదికను ప్రారంభించారు.ఈ సందర్భంగా కడవేరుగు-పెద్దరాజుపేట మధ్యలో వంతెన నిర్మాణం త్వరగా చేపట్టాలని, గ్రామంలో ఆరోగ్య ఉపకేంద్రం నిర్మించి సరైన నిధులు కేటాయించాలని సీపీఐ(ఎం)ఆధ్వర్యంలో పార్టీ మండల నాయకుడు కత్తుల భాస్కర్ రెడ్డి ఎమ్మెల్యే కు వినతిపత్రం అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సారథ్యంలో రైతంగానికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని తెలిపారు. ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అనంతల మల్లేశం, కడవేరుగు సర్పంచ్ కొమ్ముల స్వప్న, ఎంపీటీసీ గదరాజు యాదగిరి, రైతుబంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ అంకుగారి శ్రీధర్ రెడ్డి, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ తాడెం రంజిత-కృష్ణమూర్తి, ముస్త్యాల సర్పంచ్ పెడుతల ఎల్లారెడ్డి, పోతిరెడ్డిపల్లి సర్పంచ్ కత్తుల కృష్ణవేణి, పిఎసిఎస్ చైర్మన్ వంగ చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ తాళ్లపల్లి నర్సయ్య, అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## కంటి వెలుగును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి: మున్సిపల్ చైర్‌పర్సన్

**నవతెలంగాణ-సిద్దిపేట**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు రెండో విడతను వార్డు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు అన్నారు. స్థానిక 23వ వార్డులోని మంత్రి హరీశ్ రావు ఇంట్లో సోమవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని స్థానిక వార్డు కౌన్సిలర్ నాయకం లక్ష్మణ్‌తో కలిసి ఆమె ప్రారంభించారు. అదేవిధంగా 43వ వార్డులో ప్రభుత్వ బాలికల ప్రాథమిక పాఠశాలలో ప్రారంభమైన కంటి వెలుగు కేంద్రాన్ని కమిషనర్ రవీందర్ రెడ్డి, వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, కౌన్సిలర్ పయ్యావుల పూర్ణిమ ఎల్లం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్వేంద్రియానాం నయనం ప్రధానం అని, మనకున్న అన్ని అవయవాల్లో అత్యంత ముఖ్యమైనవి మన కండ్లని, అటువంటి ముఖ్యమైన అవయవాలు ఎటువంటి వ్యాధిన పడకూడదని, ఒకవేళ వ్యాధి ఏదైనా సోకితే దానిని ముందుగానే గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకం కంటి వెలుగు అని అన్నారు. స్థానిక కౌన్సిలర్ నాయకుం లక్ష్మణ్, పూర్ణిమ ఎల్లం మాట్లాడుతూ వైద్య పరీక్షల్లో ఆపరేషన్ తప్పనిసరని తేలితే ఆపరేషన్ చేయించుకోవాలని, ఈ ఆపరేషన్లు పూర్తిగా ఉచితంగా అందిస్తున్నారని, సకల సౌకర్యాలతో ఆపరేషన్లు చేయించి ఇంటికి క్షేమంగా పంపించే బాధ్యత తమదేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కాలనీవాసులు యాదగిరి, దయాకర్ చారి, కరుణాకర్, చంద్రశేఖర్ గౌడ్, లక్ష్మీరాజం, లింగం గౌడ్, అశోక్ కుమార్, వనిత, వనిత, లావణ్య రాజేష్, తదితరులు పాల్గొన్నారు.



### కంటి వెలుగు కేంద్రం పరిశీలన

**నవతెలంగాణ-దుబ్బాక**

రెండో విడత కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా దుబ్బాక పురపాలిక కేంద్రంలోని 19వ వార్డు ఆర్యవైశ్య భవన్‌లో ఏర్పాటు చేసిన శిబిరాన్ని కంటి వెలుగు ప్రోగ్రాం జిల్లా ప్రత్యేక అధికారిని జి.సరోజ సోమవారం పరిశీలించారు. వైద్యక్యాంపు సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆమె వెంట తహశీల్దార్ ఎండి.సలీం మియా, మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి, పలువురు ఉన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం



**నవతెలంగాణ-చిన్నకోడూరు**

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పూజల హరికృష్ణ అన్నారు. చిన్నకోడూరు మండలం చంద్లాపూర్ గ్రామంలో రాజన్న సూపర్ కింగ్స్ టీంకు క్రికెట్ కిట్టును అందజేశారు.. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరకంగా, మానసికంగా ధృడంగా ఉండటానికి ఎంతో దోహదపడుతుందన్నారు. క్రీడల వల్ల నాయకత్వ లక్షణాలు పెంపొందించు కోవచ్చని, క్రీడలలో గెలుపు ఓటములు సహజమన్నారు. ప్రతి క్రీడాకారుడు గెలుపు కోసం అహర్నిశలు కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడా రంగంలో కూడా పోటీ పడాలన్నారు. క్రీడాకారులకు ఎటువంటి సహాయం కావాలన్నా తన వంతు సహాయం చేస్తానని హరికృష్ణ హామీ ఇచ్చారు. రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి పూజల గోపి కృష్ణ. టిమ్ కెప్టెన్ అనుపటి రాజు, సందిళ్ళ కరుణాకర్, ఆసమ్మ గారి నాగరాజు, పిట్ల నాగార్జున, నవీన్, పిల్లి సుమన్, వెంకటేష్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి బస్సు వంశీ, ప్రతాప్, సోషల్ మీడియా కో ఆర్డినెటర్ అరవింద్, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బ్లూ క్రాఫ్ట్ ఆగ్రో పరిశ్రమ యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

సీపీఐ(ఎం) సంగారెడ్డి జిల్లా కార్యదర్శి జయరాజు



**నవతెలంగాణ-సంగారెడ్డి**

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సంగారెడ్డిలోని పిసిబి కార్యాలయంలో సదాశివపేట మండలంలోని నంది కంది గ్రామ శివారులోని ఉన్న బ్లూ క్రాఫ్ట్ ఆగ్రో ప్రైవేటు పరిశ్రమ యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు మాట్లాడుతూ నిన్న పరిశ్రమ యాజమాన్యం నిర్లక్ష్యంగా వెదజల్లుతున్న వ్యర్థ జలాలను త్రాగి 50 గొర్రెలు చనిపోయిన యాయని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమ యాజమాన్యం నిర్లక్ష్యం మూలంగా పరిశ్రమ చుట్టుపక్కల ఉన్న నందికంది, వెల్టూర్, ముబారక్పూర్ గ్రామాల రైతులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ గ్రామాల పరిధిలో ఉన్న చెరువులు కుంటలు వాగులు కలుషితం అయిపోతున్నాయని అన్నారు. ఎన్నిసార్లు ఇట్టి విషయం అధికారులకు చెప్పిన పట్టించుకోకపోవడం వల్లనే నిన్న 50 గొర్రెలు కూడా చనిపోయాయని ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పరిశ్రమను పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం. నర్సింలు, నాయకులు పి.అశోక్, రాజయ్య , ఆసిఫ్ అలీ పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి



**నవతెలంగాణ-చేర్యాల**

విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ అధ్యక్షులు ఆముదాల రంజిత్ రెడ్డి డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పాత బస్ స్టాండ్ వద్ద సోమవారం రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా రంజిత్ రెడ్డి మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల స్కాలర్ షిప్‌లు, ఫీజు రియంబర్స్‌మెంట్స్ విడుదల చేయాలని కోరారు. ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ సమావేశాలలో విద్యారంగానికి 30 శాతం బడ్జెట్ కేటాయించాలని, కాస్మోటిక్ చార్జీలను పెంచాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం అమలు చేయాలని, హాస్టల్‌లకు సొంత భవనాలను నిర్మించాలన్నారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు అరుణ్, అరవింద, యుగంధర్, శ్రీకాంత్, రాకేష్, హేమంత్, సతీష్, భరత్, అజయ్, అరుణ్ కుమార్, సాయి చరణ్ పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 1 నుంచి మన ఊరు-మనబడి



**నవతెలంగాణ-గజ్వేల్**

మన ఊరు మన బడిలో పనులు పూర్తయిన పాఠశాలలు ఫిబ్రవరి ఒకటో తేదీన ప్రారంభం చేస్తామని ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి తెలిపారు. సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మన ఊరు మనబడి కార్యక్రమంలో మొదటి విడతలో భాగంగా పనులు పూర్తి అయిన గజ్వేల్ నియోజకవర్గంలోని కొల్గూరు, పిడ్చెట్, బెజుగామ, జాలిగామ, ఇటిక్యాల, దుద్దెడ, వెలికట్ట, కుకునూరు పల్లి, చెబర్తి, వరదరాజపూర్, వర్గల్, గుంటిపల్లి 12 గ్రామాలలో పాఠశాలలను ఫిబ్రవరి 1వ తేదిన ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఫిబ్రవరి ఒకటో తేదీన మార్కక్ మండలంలోని చేబర్తి గ్రామంలో జిల్లా కలెక్టర్ ప్రశాంత్ కలిసి మన ఊరు మనబడిలో పనులు పూర్తయిన చెబర్తి పాఠశాలను ప్రారంభిస్తామన్నారు. కార్పొరేట్ స్కూల్ లకు ధీటుగా 12 రకాల వసతులు మన ఊరు మన బడి పథకంలో కల్పిస్తున్నారన్నారు. మొదటి దశలో 9123 పాఠశాలలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. పాఠశాల పూర్వ విద్యార్థి సంఘం, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు చేసునాన్నామన్నారు. ఇప్పటికే ప్రతి మండలంలో విద్యార్థుల సంఖ్య అధికంగా ఉన్న పాఠశాలలను ఎంపిక చేశామన్నారు.

## ఏఐఏవైఎస్ మండల ఉపాధ్యక్షుడి నియమాకం



**నవతెలంగాణ-బెజ్జంకి**

మండల పరిధిలోని తోటపల్లి గ్రామానికి చెందిన మాశం బాబు ఏఐఏవైఎస్ మండల ఉపాధ్యక్షుడిగా నియమాకమైయ్యారు. సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఏఐఏవైఎస్ జిల్లాధ్యక్షుడు బోనగిరి శ్రీనివాస్‌తో కలిసి మండలాధ్యక్షుడు దీటీ బాలనర్స్ బాబుకు నూతన మండల ఉపాధ్యక్షుడిగా నియమాకపత్రమందజేశారు. తనపై నమ్మకంతో ఏఐఏవైఎస్ మండల ఉపాధ్యక్షుడి నియమాకానికి సహకరించిన మండలంలోని అయా గ్రామాల అంబేద్కర్ యువజన సంఘాల సభ్యులు, మండలాధ్యక్షుడు దీటీ బాలనర్స్ కు బాబు కృతజ్ఞతలు తెలిపారు. అంబేద్కర్ యువజన సంఘం బలోపేతం చేయడానికి శాయశక్తుల కృషి చేస్తానని బాబు తెలిపారు. రేగులపల్లి గ్రామానికి చెందిన మాతంగి రవిని మండల కార్యదర్శిగా నియమించినట్లు బాలనర్స్ తెలిపారు. ఏఐఏవైఎస్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి





**నవ తెలంగాణ - సిద్దిపేట**

జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ చౌరస్తా వద్ద వాసవి క్లబ్, వాసవీ వనితా క్లబ్, వాసవీ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఒక నిమిషం మౌనం పాటించారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ గంప కృష్ణమూర్తి, ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ యాద శ్రీనివాస్, రీజియన్ చైర్మన్ పుల్లూరు శివకుమార్, డిస్టిక్ట్ ఇంచార్జ్ మాంకాళ నవీన్ కుమార్ , వాసవి క్లబ్ అధ్యక్షుడు చింత రాజేంద్రప్రసాద్, కార్యదర్శి చకిలం రవి, పీఆర్వో అయిత శంకర్, గ్రీటింగ్ చైర్మన్ మర్యాల వీరేశం, వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు తొడుపునూరి కృష్ణవేణి, కార్యదర్శి కొమురవెల్లి కల్పన, కోశాధికారి తిమిశెట్టి విజయలక్ష్మి, మర్యాల వాణి, వాసవి యూత్ క్లబ్ అధ్యక్షుడు అర్వపల్లి హరికిరణ్, కార్యదర్శి చొక్కారపు శ్రీధర్, కోశాధికారి భూమిరాజు, పి ఆర్ ఓ మహంకాల సంతోష్, చిగుళ్లపల్లి సత్యనారాయణ, తొడుపునూరి రమేష్ , నేతి రాజు, అంబటిపల్లి భాస్కర్, రఘు, జిల్లా భాస్కర్ పాల్గొన్నారు.

**నవతెలంగాణ-చిన్నకోడూరు:** గాంధీ జీవితం నుంచి ప్రతి ఒక్కరూ నేర్చుకోవాలని, ఆయన ఆశయాలతో ముందుకు సాగాలని సిద్దిపేట జిల్లా రైతుబంధు సమితి సభ్యులు మేడికాయల వెంకటేశం అన్నారు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం సికింద్లాపూర్ గ్రామ పంచాయితీ వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాల వేసి గాంధీ 75వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించి, ఘనంగా నివాళులర్పించారు. భారత రాష్ట్ర సమితి మండల నాయకులు నరసింహారెడ్డి, వెంకటరెడ్డి, బాలయ్య, పోచయ్య కనకరెడ్డి, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**నవతెలంగాణ-గజ్వేల్ :** జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గజ్వేల్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్లో మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయులందరు ఆదరించే ఒక గొప్ప స్వాతంత్ర్య సమర యోధుడు మహాత్మా గాంధీ అన్నారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి, మార్కెట్ సెక్రటరీ జాన్వెస్లీ, డైరెక్టర్లు రూబెన్, ప్రవీణ్, బీఆర్ఎస్ నాయకులు రమేష్ గౌడ్, అహ్మద్, నిజామోద్దీన్, బాబు, రాజు, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

**నవతెలంగాణ-గజ్వేల్ :** జాతిపిత మహాత్మా గాంధీజీ అహింసామార్గం ప్రపంచానికే అనుసరణీయమని బాలుర విద్యా సౌధంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా ఎ.శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం గాంధీజీ 74వ వర్ధంతిని పురస్కరించుకుని కళాశాలలో గాంధీజీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యాగ్రహం, అహింస, శాంతి అనేవి గాంధీజీ ప్రపంచానికి అందించిన అమూల్య కానుకలన్నారు. గాంధీజీ వల్లనే దేశానికి శాంతియుతంగా స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. గాంధీజీ పోరాట పటిమ, ఆయన జీవితం ఇప్పటి తరాలకు ఆదర్శప్రాయమన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎస్. గణపతిరావు, డా. రమేష్ బాబు, బాలరాజు సీనియర్ అధ్యాపకులు డా. వెల్దండి శ్రీధర్, ఎల్. ప్రవీణ్ కుమార్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ ఎం. భవాని, విజయభాస్కర్, రామచంద్రం, డా. పెద్దిరాజు పాల్గొన్నారు.







## విద్యార్థులు హిందీ భాషలో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

**నవతెలంగాణ-తొగుట**

విద్యార్థులు హిందీ భాషలో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.నర్సయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర భాష హిందీ మండలి, హిందీ టీచర్స్ ఫోరం ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభా పరీక్ష నిర్వహించారు. మండలంలోని 7 పాఠశాల నుండి 21 మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు హిందీ భాషలో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. భాషాభివృద్ధి కోసం కృషి చేయాలని అన్ని పరీక్షలతో సమానంగా హిందీ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించాలని సూచించారు.రాష్ట్ర స్థాయిలో హిందీ భాషకు ఉన్న గొప్పతనాన్ని చాటి చెప్పాలని ఆశా భవం వ్యక్తం చేశారు.అనం తరం కెజిబివి ప్రథమ స్థానం బి.కల్యాణి,ద్వితీయ స్థానం ఎన్. ప్రణతి,తొగుట ఉన్నత పాఠశాల తృతీయ స్థానం ఏ.మహాలక్ష్మిలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో హిందీ ఉపా ధ్యాయులు యస్.విష్ణు రాము,వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, రామ్మోహన్ రాజు, రమేష్,విష్ణు లింగం,మహేష్,కెజిబివి స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

**నవతెలంగాణ-నంగునూరు:** మండల స్థాయి హిందీ టాలెంట్ టెస్ట్‌లో నంగునూరు మండలం నుంచి ముగ్గురు విద్యార్థులు జిల్లాస్థాయికి ఎంపికయ్యారని ఎంఈఓ దేశిరెడ్డి తెలిపారు. సోమవారం మండల స్థాయి హిందీ టాలెంట్ టెస్ట్ నిర్వహించగా వివిధ పాఠశాలల నుంచి 40 మంది విద్యార్థులు పాల్గొన్నారు. రాజగోపాల్ పేట ఉన్నత పాఠశాలకు చెందిన వినయ్ ప్రథమ బహుమతి, నర్మెట విద్యార్థులు వైష్ణవి ద్వితీయ, అభిరాజ్ తృతీయ బహుమతి సాధించారు. గెలుపొందిన విద్యార్థులను ఇంచార్జి హెచ్ఎం రవీందర్ రెడ్డి అభినందించి డిక్షనరీ, ప్రశంసా పత్రం అందజేశారు. జిల్లా పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఆయా పాఠశాలలు హెచ్ఎంలు, హిందీ పండిట్లు, ఉపాధ్యాయులు అభినందించారు.

**నవ తెలంగాణ-సిద్దిపేట :** రాష్ట్ర భాష హిందీ మండలి, హిందీ టీచర్స్ ఫోరం ఆధ్వర్యంలో ప్రతిభా పరీక్ష ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో నిర్వహించి, గెలుపొందిన వారికి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు యస్.భగవంతయ్య బహుమతులు అందజేశారు. సీనియర్ హిందీ ఉపాధ్యాయులు జి .తిరుపతిరెడ్డి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు ప్రభాకర్, శ్రీకాంత్, శ్రీనివాస్ ,జ్యోతి, జ్యోతిర్మయి, శోభారాణి , సుల్తానా, విజయ ,రాజేందర్, శశికళ, శ్రీలత పాల్గొన్నారు.



## కాంగ్రెస్ హయాంలోనే మైనార్టీలకు పెద్దపీట

### జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నర్సారెడ్డి



**నవతెలంగాణ- గజ్వేల్ :** కాంగ్రెస్ ప్రభుత్వం హయంలోనే మైనార్టీలకు పెద్దపీట వేశామని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి అన్నారు. సోమవారం సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ ఉపాధ్యక్షుడిగా గజ్వేల్ పట్టణానికి చెందిన జాకీర్ షరీఫ్‌ను సిద్దిపేట జిల్లా డీసీసీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డితో కలిసి జిల్లా మైనారిటీ చైర్మన్ మాజహార్ మాలిక్ నియమించారు. ఈ మేరకు జాకీర్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోని మైనార్టీలకు అన్ని సంక్షేమ పథకాలు అందించాలని యువతకు ఉపాధి అవకాశాలు కల్పించామని ఆయన గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి కృషితో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ ప్రసిడెంట్ ఆంక్షారెడ్డి, తాడూరి శ్రీనివాస్ పట్టణ అధ్యక్షులు ఇమామ్‌ఉద్దీన్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బొమ్మల యాద్గిరి, మహిళా సెల్ అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి, యూత్ కాంగ్రెస్ నాయకులు నేత నాగరాజు, కర్ణాకర్ గౌడ్, టిల్లు రెడ్డి, సూర్య వర్మ, అజ్జు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లోకి భారీ చేరికలు



**నవతెలంగాణ-పుల్కల్**

ఆందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో పుల్కల్ ఉమ్మడి మండల పరిధిలోని లాల్‌సింగ్ తాండాకు చెందిన 50 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో సోమవారం బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చేరిన వారు మాట్లాడుతూ.. ఏ ప్రభుత్వం చేయలేని పనులు కేవలం బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక జరుగుతున్నాయన్నారు. గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ కల్పించడం ఎంతో సంతోషదాకమన్నారు. ముఖ్యంగా గిరిజనుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి గిరిజనులకు అన్ని విధాల ఆదుకోవడంలో ఈ ప్రభుత్వం విజయం సాధించిందన్నారు. ఈ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనుల పట్ల తాము ఆకర్షితులమై కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్‌లోకి చేరుతున్నట్టు తెలిపారు.



## నర్సరీ మొక్కలను పరిశీలించిన ఎంపీడీఓ

**నవతెలంగాణ-న్యాల్‌కల్**

మండలంలోని హుసేల్లి, శంశల్లాపూర్ గ్రామాల్లో గల నర్సరీ మొక్కలను ఎంపీడీఓ వెంకట్‌రెడ్డి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొక్కల పెంపకంలో నిర్లక్ష్యం చూపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయా గ్రామాల కార్యదర్శులను హెచ్చరించారు. అనంతరం మన ఊరు- మన బడిలో భాగంగా నిర్మాణం అవుతున్న పాఠశాల భవనాలను సర్పంచ్‌లతో కలిసి పరిశీలించారు. ఎంపీఓ సురేష్, సర్పంచ్ సుధారాణి వెంకట్ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ నాగభూషణం ఉన్నారు.



## బ్రూసెల్లా వ్యాధిపై అవగాహన

**నవతెలంగాణ-ఝరాసంగం**

బ్రుసెల్లా సూక్ష్మజీవి సంక్రమించిన పశుజాతుల నుంచి మనిషికి సోకకుండా ఈ బ్యాక్టీరియాను నియంత్రించాలనే ఉద్దేశంతో మండలంలో క్యాంపులను నిర్వహించి పశువులకు ముందస్తు టీకాలను వేయిస్తున్నట్టు మండల పశు వైద్య అధికారి సునీల్ దత్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో బ్యాక్టీరియాను నియంత్రించాలనే ఉద్దేశంతో వాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ శోభారాణి, శివకుమార్, వి ఏ రాములు, గ్రామస్తులు రాజేందర్ సింగ్, రాజు, రాములు, తుకారం తదితరులు పాల్గొన్నారు.

## ముద్దాయిపేటను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం



**నవతెలంగాణ-పుల్కల్**

పుల్కల్ మండల పరిధిలోని ముద్దాయిపేటను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి మండలంలోనే ప్రథమ స్థానంలో నిలుపుతామని బీఆర్ఎస్ పుల్కల్ మండలాధ్యక్షులు మాచర్ల విజయ్ కుమార్ అన్నారు. సోమవారం ముద్దాయిపేట గ్రామంలో సీసీరోడ్లు, మురికి కాలువల నిర్మాణాలు ప్రారంభించి మాట్లాడారు. పుల్కల్ ఉమ్మడి మండలంలో ఎక్కడా లేనివిధంగా తమ గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి ఆదర్శంగా నిలుపుతామన్నారు. ఏ ప్రభుత్వం లో జరగలేని పనులు కేవలం బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాకనే జరిగాయన్నారు. గ్రామాల్లో కనీస మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ఎల్లవేళలా కృషి చేస్తున్నదన్నారు. ఈ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను మరోమారు అధికారంలో కూర్చోబెడతాయన్నారు.



## అక్రమ కట్టడాలు తొలగింపు

**నవతెలంగాణ-న్యాల్‌కల్**

డప్పూర్ గ్రామపంచాయతీలో రోడ్డుకు ఇరుపక్కల గల అక్రమ ఇండ్ల కట్టడాలను సర్పంచ్ రవికుమార్ ఆధ్వర్యంలో జేసీబీతో సోమవారం తొలగించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. పంచాయతీ పాలకవర్గం నిర్ణయం మేరకు డ్రైనేజీ, సీసీరోడ్డు నూతనంగా వేసేందుకు రోడ్డు వెడల్పు కోసమే ఒకటో, రెండో వార్డుల్లో అక్రమ కట్టడాలు తొలగించినట్టు తెలిపారు. గ్రామస్తులు సంగారెడ్డి , నరసింహులు, అర్జున్ ఉన్నారు ..



## శంశోల్లాపూర్‌లో రెండో విడత కంటివెలుగు ప్రారంభం

**నవతెలంగాణ-న్యాల్‌కల్**

మండలంలోని శంశోల్లాపూర్‌లో రెండో విడుత కంటివెలుగు కార్యక్రమాన్ని సోమవారం సర్పంచ్ మీనాక్షి ఈశ్వర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కంటి పరీక్షలు చేయడమే కాకుండా అవసరమైన వారికి అద్దాలు కూడా ఇస్తారన్నారు. కాగా హుసేల్లీ, శంశోల్లాపూర్ గ్రామాలను ఎంపీడీవో వెంకట్‌రెడ్డి పరిశీలించి.. రోజుకు ఎంతమందికి పరీక్షలు చేస్తున్నారో వైద్యులను అడిగి తెల్సుకున్నారు. సర్పంచ్ సుధారాణి వెంకట్ రెడ్డి, వైద్యులు శ్వేత ప్రియ, మొగులయ్య, ఎంపీఓ సురేష్, పంచాయతీ కార్యదర్శి అశ్విని, అంగన్వాడీ, ఆశా వర్కర్లు తదితరులు ఉన్నారు.

## సొంత ఖర్చులతో విద్యార్థులకు అల్పాహారం



**నవతెలంగాణ-హత్నూర**

మండల పరిధిలోని కొన్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి స్పెషల్ క్లాసుల విద్యార్థులకు చిలిపిచేడ్ మండలం చండూరు గ్రామానికి చెందిన గోవర్ధన్‌రెడ్డి తనసొంత ఖర్చులతో అల్పాహారం అందించి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద పదో తరగతి విద్యార్థులకు తనవంతు సాయంగా ప్రతిరోజు స్నాక్స్, అల్పాహారం తో పాటు అవసరమైన మరింత సాయం చేస్తాన న్నారు. అనంతరం ఉపాధ్యా యు ల బృందం ప్రజాప్రతినిధులు గోవర్ధన్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## పద్మశాలీలు ఐక్యమత్యంగా ఉండాలి



**నవతెలంగాణ-జహీరాబాద్**

పద్మశాలీలు ఐక్యమత్యంగా ఉన్నప్పుడే వారి సమస్యలను పరిష్కరించుకోగలుగుతారని మాజీ ఎమ్మెల్సీ ఆర్ సత్యనారాయణ అన్నారు. సోమవారం 28వ వనభోజన పద్మశాలి మేళా కార్యక్రమాన్నిమార్కండేశ్వర మందిర ప్రాంగణంలో నిర్వహించారు. ఇందులో భాగంగా స్త్రీలకు ముగ్గుల పోటీ, మ్యూజికల్ చైర్, జ్ఞాపకశక్తి, దేశభక్తి, దైవభక్తిపాటల పోటీలు నిర్వహించగా.. ఉత్సాహంగా పాల్గొన్నారు. పురుషులకు మ్యూజికల్ చైర్, జ్ఞాపకశక్తి, ఇనుప గుండు విసరడం, దేశభక్తి, దైవభక్తి పాటల పోటీలు ఏర్పాటు చేశారు. పోటీల్లో పాల్గొన్న వారికి మొదటి, రెండో, మూడో బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్సీ ఆర్.సత్యనారాయణ, టీఎస్పీఎస్సీ సభ్యులు, జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస నామాల అశోక్, బీఆర్ఎస్ నాయకులు గొంటెల పండరిలు పాల్గొన్నారు. అనంతరం సత్యనారాయణ మాట్లాడుతూ.. పిల్లలు పోటీ పరీక్షల్లో పాల్గొనే విధంగా తల్లిదండ్రులు కృషి చేస్తూ వారికి ప్రత్యేక కోచింగ్ అందించాలని సూచించారు. సమకాలీన సమస్యలపై దృష్టి పెట్టాలని తెలిపారు. మానవ జీవితానికి ఆర్గానిక్ ఫుడ్ ఎంతో అవసరమన్నారు. జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ప్రసంగిస్తూ చట్టాలు మరియు రూల్స్‌పై అవగాహన కలిగి ఉండాలన్నారు. అలాగే న్యాయ వ్యవస్థపై ప్రత్యేకంగా అవగాహన కలిగి ఉండాలన్నారు. గొంటెల పండరి మాట్లాడుతూ.. పద్మశాలీలు ఐక్యతను కలిగి ఉండాలన్నారు. సమస్యల పట్ల పరిష్కార దిశగా పయనించాలని తెలిపారు. కాగా ఈ కార్యక్రమానికి పద్మశాలి సంఘం అధ్యక్షులు గడ్డం జనార్ధన్ అధ్యక్షత వహించారు. పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి కర్దాస్ మనోహర్, ట్రెజరర్ గడ్డం నాందేవ్, ఉపాధ్యక్షులు కను కుంట్లనర్సింహులు, ఒగ్గు విట్టల్, మరియు కొడపాక నాగరాజు, బండారి సుధీర్, గంజి కృష్ణ, బండారి సుదర్శన్, దోమల పండరి, కోస్గి ప్రభు, కొండా శివరాజ్, పేగడ శ్రీనివాస్, జట్ల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులకు రాష్ట్ర బడ్జెట్‌లో 5 శాతం నిధులు కేటాయించాలి

**నవతెలంగాణ-సంగారెడ్డి**

రాష్ట్ర బడ్జెట్‌లో వికలాంగుల సంక్షేమం కోసం 5 శాతం నిధులు కేటాయించాలని.. ఆసరా పెన్షన్ల మంజూరుకు ఆదాయ పరిమితి విధించే జీవో 17ను వెంటనే రద్దు చేయకుంటే ఉద్యమం ఉధృతం చేస్తామని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా గౌరవ అధ్యక్షులు అతిమేల మానిక్ అన్నారు. కలెక్టరేట్‌లో వికలాంగుల సంక్షేమ పీడీకి సోమవారం ఎన్‌పిఆర్‌డి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మానిక్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత ఎనిమిదేండ్లుగా ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో వికలాంగుల సంక్షేమం కోసం నిధులు కేటాయించడం లేదన్నారు. 2021-22 ఆర్థిక సంవత్సరంలో రూ.89 కోట్లు మాత్రమే నిధులు కేటాయించారన్నారు. ఈ నిధులతో వికలాంగులు ఏవిధంగా అభివృద్ధి చెందుతారని ప్రశ్నించారు. ధరల పెరుగుదలకు అనుగుణంగా పెన్షన్‌ను రూ.10వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఆసరా పింఛన్ల మంజూరుకు ఆదాయ పరిమితి విధిస్తూ 2014లో జీవో నెంబర్ 17 విడుదల చేసిందన్నారు. ఈ జీవోను 2022 అక్టోబర్ నుండి ఎందుకు అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో అర్హులైన వేలాది మంది పింఛన్లు రద్దు అయ్యాయని, ప్రభుత్వ నిర్ణయం ద్వారా పెన్షన్ల మీద ఆధార పడిన వికలాంగులు, వృద్ధులు, ఒంటరి మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వికలాంగుల వివాహ



ప్రోత్సాహం కోసం 2021-22 సంవత్సరంలో 711మంది దరఖాస్తు చేసుకుంటే 271 మందికే మంజూరు చేశారన్నారు. 2022 ఏప్రిల్ నుంచి దరఖాస్తు చేసుకున్న ప్రతీ ఒక్కరికి ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. 2021-2022, ఆర్థిక సంవత్సరంలో స్వయం ఉపాధి కోసం 829 మంది దరఖాస్తు చేసుకుంటే 386 మందికే రుణాలు మంజూరు చేశారన్నారు. ఇలాంటి ఎన్నో పథకాల ఫలాలను వికలాంగులు అందుకోలేకపోతున్నారన్నారు. ఈ పథకాలన్నింటిని సక్రమంగా అమలు చేసి వికలాంగులకు న్యాయం చేయాలని కోరారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఐదు శాతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఎన్‌పిఆర్‌డి జిల్లా నాయకురాలు జయలక్ష్మి నాయకులు సత్యనారాయణ, కృష్ణ, అఫ్సర్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలి





**నవతెలంగాణ-జోగిపేట**

వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ రవి అన్నారు. సోమవారం జోగిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. ఫిబ్రవరి 5 నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం అవుతున్నాయనీ, విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. విద్యారంగం అభివృద్ధి చెందితే.. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఉండవన్నారు. స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ రాక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొంత మంది విద్యార్థులు డ్రాప్ అవుతున్నారని.. పెండింగ్‌లో ఉన్న వాటిని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో విద్యారంగానికి కోటారి కమిషన్ నివేదిక ప్రకారం 30 శాతం నిధులు కేటాయించకపోతే విద్యార్థులను ఐక్యం చేసి ఉద్యమాలు చేస్తామని హెచ్చ రించారు. కళాశాల ప్రిన్సిపల్ అడవిరాజు, జిల్లా కార్యదర్శి నల్లవల్లి రమేష్, ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమలపై పీసీబీకి ఫిర్యాదు

**నవతెలంగాణ-జిన్నారం**

పరిశ్రమల నుంచి వెలువడుతున్న కాలుష్యం, వాసన, విపరీతమైన దుమ్ముకు తమ ప్రాణాలకు సంకటంగా మారుతున్నదని గడ్డపోతారం గ్రామానికి చెందిన నారబోయిన శ్రీనివాస్, వుణ్యాల సత్యనారాయణ బృందం సోమవారం పీసీబీ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలోని గడ్డపోతారం గ్రామ పంచాయతీ పరిధిలో గల గడ్డపోతారం, చెట్ల పోతారం పరిసర ప్రాంతాల్లో గల పరిశ్రమల నుంచి కాలుష్యం, భరించలేని వాసనలు, విపరీతమైన దుమ్ము వస్తుండడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. స్థానిక అయ్యమ్మ చెరువుపై భాగంలో గల వివిధ రకాల పరిశ్రమల నుంచి వెలువడుతున్న కాలుష్యం, భరించలేని వాసనలు స్థానికులకు నిత్య నరకంగా మారాయంటూ వాపోయారు. దీంతో రామచంద్రపురం కాలుష్యం యంత్రం మండలి విభాగం ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ కుమార్ పాటక్‌కు సోమ



వారం ఫిర్యాదు చేశామన్నారు. ఇందుకు ఆయన స్పందించి.. వెంటనే గడ్డపోతారం పారిశ్రామిక వాడకు పీసీబీ ఏఈ ఎస్ రవికుమార్‌ను పంపించారన్నారు. ఈ మేరకు అయ్యమ్మ చెరువు పరిశీలన, కంపెనీల తీరు తదితర అంశాలు సదరు అధికారికి వివరించామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, సత్యనారాయణ, స్థానికులు పాల్గొన్నారు.

## నర్సరీ కేంద్రాన్ని పరిశీలించిన ఎంపీడీవో



**నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్**

హుస్నాబాద్ మండలంలోని కుచనపల్లి గ్రామంలోని నర్సరీ కేంద్రాన్ని సోమవారం ఎంపీడీవో కుమారస్వామి పరిశీలించారు. మొక్కల పెంపకంలో నిర్లక్ష్యం చేయొద్దని సూచించారు. పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. కేసు రెడ్డి రామచంద్ర రెడ్డి, టీఏ పరశురాం, పంచాయతీ కార్యదర్శి రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**నవతెలంగాణ-దౌల్తాబాద్**

మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన చాతల రాజవ్వ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం తెల్లవారుజామున మృతి చెందారు. విషయం తెలుసుకొని ఎమ్మెల్యే రఘునందన్ రావు ఆదేశాల మేరకు తాజా మాజీ జెడ్పిటిసి వీరమని భూపాల్ రెడ్డి బిజెపి కార్యకర్తలు బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్రం ఇంచార్జి కొండేళ్ల భానుప్రసద్, గ్రామ అధ్యక్షులు గడ్డం స్వామి, శివంధి శ్రీనివాస్, రైతు సమన్వయ అధ్యక్షులు కె. ఏళ్ళం, మండల సభ్యులు, మధు సభ్యులు ,ప్రవీణ్, కనక రాజు, రాజయ్య వెంకట్, రాజు తదితరుల పాల్గొన్నారు.

## కురుమ సంఘం మండల అధ్యక్షులుగా ఎర్రోల్ల రమేష్



**నవతెలంగాణ కొండపాక :** కొండపాక మండల కురుమ సంఘం అధ్యక్షులుగా సిరసనగండ్ల ఉప సర్పంచ్ ఎర్రోళ్ల రమేష్ ఎన్నికయ్యారు. సిద్దిపేట జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు కోరే ఎల్లయ్య ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు జిందం రాజమల్లయ్య,జిల్లా ఉపాధ్యక్షులు పుల్ల బీరయ్య,పులి బాల్ చంద్రం తో కలిసి నియమాక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎర్రోల్ల రమేష్ మాట్లాడుతు కుల సంక్షేమం కొరకు తనవంతు కృషి చేస్తామన్నారు అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## త్వరితగతిన అభివృద్ధి పనులు పూర్తి చేయాలి



**నవతెలంగాణ-పటాన్‌చెరు**

పటాన్‌చెరు డివిజన్ పరిధిలో చేపడుతున్న అంతర్గత సీసీరోడ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ నుంచి నందన్ రతన్ ప్రైడ్ కాలనీ మీదుగా సింఫనీ కాలనీ వరకు నిర్మిస్తున్న సీసీరోడ్డు నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూడు కోట్ల రూపాయల అంచనా వ్యయంతో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించామని, మరికొద్ది రోజుల్లో పూర్తిస్థాయిలో పనులు పూర్తవుతాయన్నారు. దీంతో పాటు అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని గ్రీన్ ఫీల్డ్స్ మీదుగా సింఫనీ కాలనీ వరకు చేపట్టిన రహదారి నిర్మాణ పనులు పూర్తయ్యాయని తెలిపారు. రెండు రహదారుల నిర్మాణం పూర్తయితే సుమారు పది కాలనీల ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యం అందుబాటులోకి వస్తుందన్నారు.

## బడ్జెట్ సమావేశాల్లో అంగన్వాడీ టీచర్లు, ఆయా లా సమస్యలు చర్చించాలి

**నవతెలంగాణ-పటాన్‌చెరు**

అంగన్వాడి టీచర్లు ఆయాల సమస్యలను వచ్చే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో చర్చించే విధంగా కృషి చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వాజ్ అలీ, నాగేశ్వరరావులు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డిని కోరారు. ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. ఈ అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రస్తుతం అంగన్వాడీ టీచర్లకు వచ్చే వేతనాలు సరిపోవడం లేదన్నారు. వారికి కనీస వేతనం రూ.26 వేలకు పెంచాలన్నారు. ఎన్‌హెచ్‌టీఎస్ ఆప్‌ను వెంటనే రద్దు చేయాలన్నారు. 20 ఏండ్లుగా పని చేస్తున్నా.. నేటికీ ఉద్యోగ భద్రత లేదని.. రాష్ట్ర ప్రభుత్వం వారిని ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. దీనితో పాటు హెల్త్ కార్డులు, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలన్నారు. ఐదేండ్లుగా పెండింగ్‌లో ఉన్న టీఏ డీఏ బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు. పదవి విరమణ టీచర్లకు రూ.5 లక్షలు, ఆయాలకు రూ.3లక్షలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీచర్లు రాధిక, శమంత,జయ మాల, హరి పాల్గొన్నారు.



## హెూరాహెూరీగా కుస్తీ పోటీలు



**నవతెలంగాణ-రాయికోడ్**

మండల పరిధిలోని కర్చల్ గ్రామంలో ఉర్సు ఉత్సవాలు గత 5 రోజుల నుంచి ఘనంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం సర్పంచ్ కాపు శ్రీనివాస్ రెడ్డి, నిర్వాహకులు బాబు మియా, రుక్మోద్దీన్, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో కుస్తీ పోటీలు నిర్వహించారు. కుస్తీ పోటీలు ఆసక్తికరంగా సాగాయి. జిల్లా నుండి పలువురు మల్లయోధులు హాజరయ్యారు. మహారాష్ట్ర, కర్ణాటక, రాష్ట్రాల మల్లయోధులు కుస్తీ పోటీలలో పాల్గొన్నారు. కుస్తీ విజేతలకు ప్రథమ బహుమతిగా 5 తులాల వెండి కడియం, ద్వితీయ బహుమతిగా 4.5 తులాల వెండి కడియం ఇతర కుస్తీ పోటీ విజేతలకు నగదు బహుమతులను రాయికోడ్ ఎస్సై ఏడుకొండలు, స్థానిక సర్పంచ్ కాపు శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ షేక్ యాదుల్లా, గ్రామ పెద్దల చేతుల మీదుగా అందజేశారు. ఈ ఉత్సవాలకు ఇందూర్ పీఏసీఎస్ చైర్మన్ హన్మంతు, ఆయా గ్రామల సర్పంచులు తుల్జామ్మ మొగులయ్య, పుర్ర హన్మంతు, దండు నాగార్జున, ప్రవీణ్ కుమార్, మహిపాల్ రెడ్డి, సలీం, నర్సమ్మ అడివయ్య, పీపడ్ పల్లి ఎంపీటీసీ కృష్ణ, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరయ్యారు. భక్తులు, వివిధ గ్రామాల ప్రజలు భారీ సంఖ్యలో హాజరై దర్గా వద్ద మొక్కులు తీర్చుకుని జాతర ఉత్సవాల్లో పాల్గొన్నారు.

## కేవీపీఎస్ డైరీ ఆవిష్కరణ

**నవతెలంగాణ-సంగారెడ్డి**

కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) డైరీని సంగారెడ్డి జిల్లా సోషల్ వెల్ఫేర్ డిడి జగదీష్ తన కార్యాలయంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్, మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే, బాబు జగ్జీవన్ రామ్ లాంటి మహనీయుల ముఖ్య ఘట్టాలను, దళిత గిరిజనులకు ఉపయోగపడే జీవోలు చట్టాలను పొందుపరిచి కేవీపీఎస్ డైరి తీసుకురావడం అభినందనీయమన్నారు. ఈ డైరీలు దళిత గిరిజనులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అభినందించారు. అనంతరం కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆతిమెల మాణిక్ మాట్లాడుతూ.. సంఘం రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో డైరీనీ తీసుకువచ్చామన్నారు. ప్రజలకు సంబంధించిన అనేక ముఖ్యమైన



సమాచారం ఈ డైరీలో ఉందన్నారు. దళిత్ సీనియర్ నాయకులు రిటైర్డ్ ప్రిన్సిపాల్ అనంతయ్య జిల్లా అధ్యక్షులు పి. అశోక్ సామాజిక సంఘాల నాయకులు సురేష్, బస్వరాజ్, బానుతేజ, తదితరులు పాల్గొన్నారు.

## శివంపేట కార్యదర్శిని విధుల నుంచి తొలగించాలి

- డీపీఓకు సర్పంచ్, ఉప సర్పంచ్ ఫిర్యాదు

**నవతెలంగాణ-పుల్కల్**

శివంపేట గ్రామ కార్యదర్శి అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నాడని.. అతడిని వెంటనే విధుల నుంచి తొలగించాలని ఆ గ్రామ సర్పంచ్ రాజిరెడ్డి, ఉపసర్పంచ్ నత్తి దశరథ్ సోమవారం సంగారెడ్డి డీపీఓకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కార్యదర్శి అవినీతి అక్రమాలకు పాల్పడడమే కాకుండా.. శివంపేటలో ఎవరైనా నూతనంగా ఇల్లు నిర్మిస్తే దాని అనుమతి కోసం పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకుంటున్నాడని ఆరోపించారు. డబ్బులు ఇచ్చిన వారికే అనుమతి ఇస్తున్నాడన్నారు. గ్రామాభివృద్ధికి సహకరిం చడం లేదని.. ఇలాంటి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న కార్యదర్శిని



వెంటనే విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. లేనియెడల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

## విద్యార్థులకు వైద్య పరీక్షలు





**నవతెలంగాణ -కల్హేర్**

సిర్గాపూర్ మండలంలోని నల్లవాగు గ్రామ స్థానిక రెసిడెన్షియల్ స్కూల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి పరిశుభ్రతపై అవగాహన కల్పించినట్టు సిర్గాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి విజయ్ కుమార్ తెలిపారు. వాతావరణ మార్పులతో నల్లవాగు గ్రామ రెసిడెన్షియల్ పాఠశాలలో గత రెండు మూడు రోజుల నుంచి విద్యార్థులకు జలుబు, దగ్గు వంటి అనారోగ్య సమస్యలు వస్తున్నాయని పాఠశాల ప్రిన్సిపల్, వార్డెన్ ప్రాథమిక ఆరోగ్య సిబ్బందికి సమాచారం అందించారు. దీంతో సోమవారం మండల వైద్యాధికారి డాక్టర్ విజయ్ కుమార్ తన సిబ్బందితో పాఠశాలలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులకు చేతుల శుభ్రత, వ్యక్తిగత శుభ్రత, అంటు వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. విద్యార్థులు వర్షాకాలం వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని చుట్టూ ఉన్న పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. విద్యార్థులకు ఎవరికైనా ఒళ్ళు నొప్పులు, జలుబు, దగ్గు, టైఫాయిడ్, మలేరియా జ్వరాలు వంటి వ్యాధుల లక్షణాలు ఉన్నట్లయితే తమకు సమాచారం అందించాలన్నారు. అనంతరం స్కూల్లోని డార్మెంటరీ వసతి గృహాలను, భోజనశాలను, వాటర్ ట్యాంకులను తిరిగి పరిశీలించారు. వారానికి ఒక్కసారి వాటర్ ట్యాంకులు కడిగించా లని క్లోరినేషన్ చేయాలని భోజనశాల చుట్టూ బ్లీచింగ్ పౌడర్ చల్లాలని స్కూల్ పరిసరాల్లో శానిటైజేషన్ చేయించాలని స్కూల్ ప్రిన్సిపాల్‌కు తెలిపారు. అనంతరం మండల కేంద్రమైన సిర్గాపూర్ లో కొన సాగుతున్న కంటి వెలుగు క్యాంపు శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఓపి రిజిస్ట్రేషన్, అయ్యర్ మిషన్తో కంటి పరీక్షలు నిర్వహించే విధానాన్ని చూశారు, ట్యాబ్ వన్ ట్యాబ్ 2 లో ఆన్లైన్లో వివరాలు నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు.కంటి వెలుగు మెడికల్ ఆఫీసర్ మాలిపాటిల్ భగవాన్ పి హెచ్ ఎస్ నిర్మల మండల హెల్త్ సూపర్వైజర్ సుగుణ, ఆప్తమాల్జిస్ట్ సరిత, ఏఎన్ఎంలు కవిత, డిఈఓ మీనా, ప్రవీణ్, స్కూల్ ప్రిన్సిపల్ పాండు పాల్గొన్నారు.

## కంటి వెలుగును పరిశీలించిన నేషనల్ డిఫెన్స్ కళాశాల బృందం



**నవతెలంగాణ-కొండపాక**

కుకునూరుపల్లి గ్రామపంచాయతీలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని నేషనల్ డిఫెన్స్ కళాశాల బృందం సభ్యులు సోమవారం పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమ అమలు తీరును అడిగి తెలుసుకున్నారు జిల్లా వైద్య అధికారి డాక్టర్ కాశీనాథ్ బృందం సభ్యులకు కంటి వెలుగు కార్యక్రమం విషయాలను వివరించారు. కార్యక్రమంలో గడ ప్రత్యేక అధికారి ముత్యంరెడ్డి ఎంపీటీసీల ఫోరం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ పిఎన్ఆర్ సంస్థ చైర్మన్ పోల్యంపల్లి నరేందర్ తదితరులు ఉన్నారు.

## పదో తరగతిలో 10 జీపీఏ సాధిస్తే రూ.10 వేల నజరానా : ఎంపీటీసి ఆకుల హరీష్



**నవతెలంగాణ- సిద్దిపేటరూరల్**

పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు 10 వేల రూపాయలు బహుమతిగా ఇస్తానని ఎంపీటీసీ హరీష్ ప్రకటించారు. సోమవారం నారాయణరావుపేట మండలం గుర్రాలగొంది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేసి మాట్లాడారు. మంత్రి హరీశ్‌రావు స్ఫూర్తితో 16 మంది విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ చేసినట్లు తెలిపారు. బాగా కష్టపడి చదివి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఇంచార్జి హెచ్ఎం రాజనర్సు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మందార పత్రంపై గాంధీ చిత్రాన్ని చిత్రించిన రామకోటి రామరాజు



**నవతెలంగాణ- గజ్వేల్**

మహాత్మగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని అర చేతిలో పట్టే అతిచిన్న మందారం పత్రంపై మహాత్మగాంధీ చిత్రాన్ని అత్యంత అద్భుతంగా చిత్రించి సోమవారం రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి తన దేశభక్తిని చాటుకున్నాడు గజ్వేల్ పట్టణానికి చెందిన కలారత్న రాష్ట్రస్థాయి అవార్డ్ గ్రహీత, భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం బియ్యంతోను, మరొక్క సారి సబ్బుబిళ్ళ మీద వేశానన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన వ్యక్తి, సత్యం, అహింసా ఆయన సిద్ధాంతాలన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



**నవతెలంగాణ-దుబ్బాక**

దుబ్బాక పరిధిలోని అక్బరుపేట భూంపల్లి మండలం బొప్పాపూర్ గ్రామానికి చెందిన ఉసిక అనసూయ గత కొద్ది రోజుల కిందట మోకాలి శస్త్ర చికిత్సకు సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకున్నారు. ఆమెకు మంజూరైన రూ.60 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును సర్పంచ్ బండమీది బాలమని మల్లయ్య సోమవారం బాధితురాలికి అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మంత్రి హరీశ్‌రావు, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఉప సర్పంచ్ రాగుల రాజేందర్ గౌడ్, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు మాధవనేని కమలాకర్ రావు, రాగుల దుబ్బరాజ గౌడ్, అంజా గౌడ్కొలిపాక బాల్ నర్సు, బసవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హాత్‌సే హాత్ జోడో పాదయాత్ర విజయవంతం చేయాలి

**జిల్లా నాయకులు గాంధారి నరేందర్ రెడ్డి**

**నవతెలంగాణ-తొగుట**

రాబోయే ఎన్నికల్లో దుబ్బాక నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేస్తామని జిల్లా నాయకులు గాంధారి నరేందర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని విలేకరులతో మాట్లాడుతూ ఫిబ్రవరి 1 నుంచి దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి చేపట్టబోయే ఆత్మగౌరవ యాత్రను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులను కోరారు. పెద్ద మసాన్ పల్లి ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజల అనంతరం పాదయాత్ర ప్రారంభం అవుతుందన్నారు. పాదయాత్ర ముఖ్య ఉద్దేశం దుబ్బాక నియోజకవర్గాన్ని గతంలో కాంగ్రెస్ హయాంలో చేసిన అభివృద్ధి తప్ప ఈ రాష్ట్ర ప్రభుత్వం చేసిందేమీ లేదన్నారు. ప్రభుత్వం దుబ్బాక పై సవతి తల్లి ప్రేమని చూపిస్తూ నియోజకవర్గం వెనకబాటుకు ముఖ్యమంత్రి, మంత్రి కారణమని ఎద్దేవా చేశారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రాగానే అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలు ఇంటింటికి అవగాహన కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కొంగరి నర్సింలు ముదిరాజ్, టిపిసిసి ఫిషర్ మెన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేపాక తిరుపతి ముదిరాజ్, పిఏసిఎస్ డైరెక్టర్ ఏన్నం మహిపాల్ రెడ్డి, ఐఎన్టీయూసి దుబ్బాక నియోజకవర్గం అధ్యక్షులు చిక్కుడు బాలమల్లు ముదిరాజ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లింగాల కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి చిక్కుడు ఉప్పలయ్య, యూత్ అధ్యక్షులు ముడికే స్వామి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# దళితబంధు అమలు నిర్లక్ష్యంపై అసెంబ్లీలో చర్చించండి

**నవ తెలంగాణ-రాయపోల్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితుల సాధికారత కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దళిత బంధు పథకం కొద్ది మందికి మాత్రమే ఇచ్చి నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఈ సమస్యపై త్వరలో జరగబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావుకు విన్నవించామని డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ దళిత బంధు పథకం అమలులో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్యంపై అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీయాలని విజ్ఞప్తి చేశారు. రాయపోల్ మండలల కేంద్రంలో ఎమ్మెల్యేను డిబిఎఫ్ నేతలు కలిసి బడ్జెట్ కేటాయింపులు ఖర్చుల పై ప్రభుత్వ నిర్లక్ష్యం పై ఎమ్మెల్యేతో చర్చించారు.దళిత బంధు పథకానికి 2022-23 బడ్జెట్ లో 17,700 వేల కోట్లు కేటాయించినప్పటికి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని, రెండవ విడత ప్రతి నియోజకవర్గంలో 500 మంది లబ్దిదారులను ఎంపిక చేస్తామని ప్రభుత్వ ఇచ్చిన హమి కాగితాలకే పరిమితమైందని ఎమ్మెల్యేకు వివరించగా ప్రభుత్వ నిర్లక్ష్యం పై అసెంబ్లీలో చర్చిస్తామని ఎమ్మెల్యే హమి ఇచ్చారు. ఈ



కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఏగొండ స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు పాల్గొన్నారు.

# చెరువులో వ్యక్తిగల్లంతు.. ఆచూకీ కోసం గాలింపు

**నవ తెలంగాణ-రాయపోల్**

ప్రమాదవశత్తు వ్యక్తి చెరువులో గల్లంతైన సంఘటన రాయపోల్ మండలం ఆరేపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు, గ్రామస్థులు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని ఆరేపల్లి గ్రామానికి చెందిన కొంపల్లి బాలయ్య వారి బంధువులు ఇటీవల మృతి చెందగా దశదినకర్మ సందర్భంగా అందరూ కలిసి గ్రామంలోని చెరువులో స్నానాలు చేయడానికి వెళ్లారు.చెరువులో దిగి స్నానం చేస్తున్న సందర్భంలో ప్రమాదవశాత్తు బాలయ్య నీట మునిగిపోయాడు. అక్కడే ఉన్న కొంతమంది బాలయ్య ఆచూకీ కోసం చెరువులో వెతికినప్పటికీ ఆచూకీ లభించలేదు. వెంటనే పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని గమనించి గజ ఈతగాళ్లను రప్పించి బాలయ్య కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు చేపడుతున్నారు. ఇప్పటి వరకు బాలయ్య ఆచూకీ లభించకపోవడంతో చీకటి కావడంతో గాలింపు చేయడం కష్టతరమవుతుంది.



## రైల్వే బ్రిడ్జి కింది రోడ్డును వెంటనే మరమ్మతు చేయాలి

**నవ తెలంగాణ -గజ్వేల్**



గజ్వేల్ నుంచి దౌల్తాబాద్ వెళ్లే మార్గంలోని రైల్వే బ్రిడ్జి కింద రోడ్డుకు వెంటనే మరమ్మతు చేయాలని బీజేపీ మండల అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్ అన్నారు. సోమవారం రైల్వే బ్రిడ్జిని ఆయన పరిశీలించారు. బ్రిడ్జి కింద తవ్వడంతో గుంతలు ఏర్పడి వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. అక్కడ కనీసం హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ మండల ఉపాధ్యక్షులు రామగిరి నవీన్, గజ్వేల్ టౌన్ కిసాన్ మోర్చ అధ్యక్షుడు మార్కంటి ఏగొండ నాయకులు రమేష్ గౌడ్ ,మనోహర్, నవీన్, ఆనంద్ గౌడ్ పాల్గొన్నారు.

## కంటి వెలుగు కేంద్రాలను పరిశీలించిన మానిటరింగ్ ఆఫీసర్



**నవతెలంగాణ-దుబ్బాక**

దుబ్బాక పరిధిలోని అక్బరుపేట భూంపల్లి మండలం చిట్టాపూర్, దుబ్బాక మండలంలోని తిమ్మాపూర్, ఆకారం గ్రామాల్లో ఏర్పాటు చేసిన రెండో విడత కంటి వెలుగు కేంద్రాలను కంటి వెలుగు జిల్లా మానిటరింగ్ ఆఫీసర్, జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ జి.సరోజ సోమవారం పరిశీలించారు. కంటి పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు. సర్పంచ్ పోతనక రాజయ్య, పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్, భూంపల్లి పీహెచ్‌సీ వైద్య సిబ్బంది, కంటి వెలుగు క్యాంపు సిబ్బంది పాల్గొన్నారు.

## ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

**జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని**



**నవతెలంగాణ-మెదక్ రూరల్**

ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలనిమెదక్ జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని అన్నారు సోమవారం ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదుదారుల నుంచి అర్జీలను స్వీకరించారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి పోలీస్ స్టేషన్లలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను పరిష్కరించడంలో ముందుండాలన్నారు

## అనారోగ్యంతో వృద్ధుడి మృతి

**నవతెలంగాణ-మునిపల్లి**

లింగంపల్లి గ్రామ శివారు జాతీయ రహదారి పక్కన జామ తోట గేటు ముందర గుర్తు తెలియని వ్యక్తి(65) అనారోగ్యంతో బాధపడుతూ పడిపోయి ఉన్నాడు. స్థానికులు వెంటనే అతన్ని జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ వృద్ధుడు మృతి చెందారు. మృతదేహాన్ని జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో భద్రపర్చారు. ఇతని బంధువులు ఎవరైనా ఉంటే 8217656749, 7901148476 నంబర్లలో సంప్రదించాలని ఎస్ఐ చల్లా రాజశేఖర్ తెలిపారు.

